జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 31, జులై 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## వంట పాత్రలతో వాగులు దాటుతున్న గిరిపుత్రులు



**అల్లూరి జిల్లా,మహానాడు:** అల్లూరి జిల్లాలోని పెదబయలు మండలంలోని జామిగూడలో ప్రతి ఏటా వర్షాకాలంలో గుంజివాడ వాగు దాటేందుకు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్యం, సరుకులు కావాలన్నా వంతెన దాటి వెళ్లాల్సిన పరిస్థితి. వంతెన లేకపోవడంతో కాళ్ళు చేతులు పని చేయని, అనారోగ్యానికి గురైన వృద్ధురాలిని ఆసుపత్రికి తరలించేందుకు వంట పాత్ర సహాయంతో వాగును దాటించారు. ఇప్పటికైనా వంతెన నిర్మించి ఇవ్వాలని రెండు పంచాయితీల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ‘పువ్వు’కు ‘సంఘ’ సంస్కరణ?

- బీజేపీ దారి మార్చనున్న ఆరెస్సెస్?
- ఆ ఇద్దరికే పరిమితమన్న భావనకు తెర
- పార్టీలో వ్యక్తి ప్రాధాన్యతకు స్వస్తి
- తగ్గనున్న మోదీ-అమిత్‌షా ప్రాధాన్యం
- మళ్లీ ‘సంఘ’ వికాసం
- ఇక కమలానికి ‘సంఘ’ సొబగులు
- మళ్లీ సైద్ధాంతికమూలాల దిశగా బీజేపీ
- ఇటీవల ఎన్నికల ఫలితాలే కారణం
- కొత్తగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి?
- పరిశీలనలో సునీల్‌బన్సల్, కేశవ్‌ప్రసాద్ మౌర్య, వినోద్ తారడే?
- 3 రాష్ట్రాల ఎన్నికల్లోగా నియామకం?
- ‘పుట్టు బీజేపీ’ కార్యకర్తల గుర్తింపు
- దేశవ్యాప్తంగా వారి పేర్లు నమోదు
- ఇక పార్టీ వారికే పదవులు
- వలస నేతలకు తగ్గనున్న ప్రాధాన్యం
- దక్షిణాదిలో పుట్టుపార్టీ నేతలకే రాష్ట్రపార్టీ పగ్గాలు
- వలస నేతలకు జిల్లా అధ్యక్ష పదవులు
- సంఘ్ సుదీర్ఘ రాజకీయ ప్రణాళిక
- జార?ండ్ ‘టోలీ’ భేటీలో కీలక నిర్ణయాలు?





(మార్తి సుబ్రహ్మణ్యం)

దేశంలో పదేళ్లు ఎదురులేకుండా వెలిగిన పువ్వు పార్టీకి ఇటీవలి ఎన్నికల్లో తగిలిన దెబ్బ.. మళ్లీ ఆ పార్టీని మూలాలకు తీసుకువెళ్లేందుకు కారణమయింది. ఇప్పటికే బీజేపీ అంటే మోదీ-అమిత్‌షాగా ఉన్న భావనను చెరిపేసి, మళ్లీ సంఘ్ భావజాలం దిశగా పార్టీని నడిపించేందుకు.. ఆ పార్టీ మార్గదర్శి మిగతా.. 2లో

బ్రాయిలర్ చికెన్‌లో క్యాన్సర్ కారకమైన

# ఆర్సెనిక్ రసాయనం

- చికెన్‌ను తెచ్చిన వెంటనే 23 గంటల్లో వండుకోవాలి
- నాటుకోడి తింటే ఆరోగ్యానికి మేలు
- వారమంతా చికెన్ తింటే కచ్చితంగా ప్రమాదమే
- చికెన్ వండుకొని తినడం చాలా మంచిది
- ఫ్రై చేసుకొని అస్సలు తినకూడదు
- కోళ్లకు పెట్టే ఆహారంలో ఆర్సెనిక్ అనే విష రసాయనం
- ఆ కోళ్లను ఎక్కువగా తింటే గుండె జబ్బులు డయాబెటిస్, నరాల బలహీనత, క్యాన్సర్ వచ్చే ప్రమాదం
- సూపర్ మార్కెట్‌లో నిల్వ ఉంచే 50% చికెన్లో ఆర్సెనిక్



**మహానాడు:** చికెన్ తింటే మన శరీరంలో ప్రోటీన్స్ పెరుగుతాయి. అందువల్ల ప్రోటీన్స్ వల్ల వ్యాధి నిరోధకశక్తి మరింత బలపడుతుంది. తద్వారా రకరకాల వైరస్‌లను ఎదుర్కొనే శక్తి మన శరీరానికి వస్తోంది. అయితే నాటుకోడి తింటే ఆరోగ్యానికి మేలు గానీ ఫారం కోళ్లను ఎక్కువగా తింటే మాత్రం లేనిపోని ఆరోగ్య సమస్యలు మిగతా.. 2లో

## కార్యకర్తకు చెప్పులు తొడిగిన ఎమ్మెల్యే డాక్టర్ కొలికపూడి

- బాబు సీఎం అయ్యేంతవరకూ చెప్పులు వేయనన్న కార్యకర్త శపథం..
- అది తెలిసి స్వయంగా ఆయనకు చెప్పులు తొడిగిన తిరువూరు ఎమ్మెల్యే డాక్టర్ కొలికపూడి
- సోషల్‌మీడియాలో కొలికపూడికి ప్రశంసల వర్షం

**తిరువూరు,మహానాడు:** చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేంత వరకు తాను చెప్పులు వేసుకోనంటూ శపథం చేసి.. ఐదు సంవత్సరాలుగా ఆచరించిన కార్యకర్తకు చెప్పులు తొడిగి, ఎమ్మెల్యే డాక్టర్ కొలికపూడి శ్రీనివాసరావు తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత చెప్పులు వేసుకుంటానని శపథం చేసిన టీడీపీ వీరాభిమానికి తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు మార్కెట్‌లో చెప్పులు తొడిగారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాతే చెప్పులు వేసుకుంటానని వల్లంపట్ల ఐటీడీపీ ఛాంపియన్ గాడిచర్ల



మారేశ్వరరావు శపథం చేసుకున్నాడు. ఆయన తిరువూరులోని రైతు బజార్‌లో కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు.


మంగళవారం స్వయంగా నరేష్‌ను కలిసిన ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు.. ఆయనకు చెప్పులు తొడిగారు. గత 20సంవత్సరాల నుంచి తిరువూరులో టీడీపీ విజయం చెందటం చూడలేదని, మిగతా.. 4లో

12 రోజుల్లోనే

# 12 వేల కోట్లు

- రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల
- లక్షన్నర లోపు 6.40 లక్షల రైతులకు మాఫీ
- అసెంబ్లీ ప్రాంగణం నుంచే రైతుల ఖాతాల్లో జమ
- రైతుల సంతోషం చూస్తుంటే నా జన్మ ధన్యమైంది
- సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:** ఆగస్టు నెలలోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని.. ఈ ఏడాది ఆగస్టులోనే తెలంగాణలోని రైతులందరూ రుణ విముక్తులయ్యారని, రెండు లక్షల రుణ భారం తీరటంతో నిజమైన స్వేచ్ఛను పొందారని



ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఈ జులై, ఆగస్ట్ నెలలు దేశ చరిత్రలోనే లిఖించదగ్గ నెలలని అభివర్ణించారు.

కేవలం 12 రోజుల్లోనే రూ.12 వేల కోట్ల రుణం మాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వం చిత్తశుద్ధికి అద్దం







ఇదిగో.. వెంకటరెడ్డి

# గ‘లీజు’ బాగోతం!

- పెద్దిరెడ్డి సేవలో ఏపీఎండీసీ వెంకటరెడ్డి
- అడ్డగోలుగా గ్రానైట్ లీజు మంజూరు
- అడ్డగోలుగా పెద్దిరెడ్డి బంధువులకు
- దరఖాస్తుల ఉపసంహరణకు ఆదేశాలు
- పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కుమారుడు పొన్నవోలు కార్తీక్‌రెడ్డికి అడ్డగోలుగా గ్రానైట్ లీజు మంజూరు
- 5 లీజులకు మైనింగ్ ప్లాన్

**చిత్తూరు,మహానాడు:** ఏ అధికారైనా తాను పని చేసే సంస్థకు మేలు చేయాలని చూస్తారు. కానీ, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో కేంద్ర సర్వీసుల నుంచి రాష్ట్రానికి వచ్చి గనుల శాఖ, ఏపీఎండీసీల బాస్‌గా వ్యవహరించిన వీజీ వెంకటరెడ్డి మాత్రం వైఎస్సార్సీపీ పెద్దల ప్రయోజనాలే లక్ష్యంగా పని చేశారు.

చిత్తూరు జిల్లాలో గ్రానైట్ లీజుల విషయంలో ఏపీఎండీసీకి నష్టం జరుగుతుందని తెలిసినా సరే, అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బంధువులకు మేలు మిగతా.. 4లో

## కేరళలో ప్రకృతి విలయం

- విరిగి పడిన కొండచరియలు 80 మంది మృతి
- కేరళలో నేడు, రేపు సంతాప దినాలుగా ప్రకటించిన కేరళ ప్రభుత్వం

**వయనాడ్,మహానాడు:** కేరళలోని వయనాడ్‌లో ప్రకృతి విలయం ధాటికి మరణాల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు 80 మృతదేహాలు లభ్యమయ్యాయని, రెస్క్యూ



ఆపరేషన్ కొనసాగుతోందని సీఎస్ వేణు తెలిపారు. దాదాపు 116 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. కాగా అక్కడ వరదల్లో మృత దేహాలు కొట్టుకొస్తున్నాయి. బాధితులు తమను కాపాడా లంటూ ఆత్మీయులకు ఫోన్లు చేసి వేడుకుంటున్న ఘట నలు వెలుగులోకి వస్తున్నాయి. మిగతా.. 2లో



## భట్టన్న.. భలే గట్టన్న!

- డిప్యూటీ సీఎం భట్టికి సీఎం రేవంత్ కితాబు

**హైదరాబాద్, మహానాడు :** పోయినాయన (గత సీఎం) తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెడితే ఆరు నెలల్లో ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ, రుణమాఫీ వంటి కార్యక్రమాన్ని 12 రోజుల్లో పూర్తిచేసి నిబద్ధత చాటుకున్న డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను, అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

మంగళవారం అసెంబ్లీ ఆవరణలో రెండో విడత రైతు రుణమాఫీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎంను అభినందిస్తూ మిగతా.. 2లో



## నారా లోకేష్ “ప్రజాదర్బార్”కు తరలివస్తున్న ప్రజలు

- బాధితుల కన్నీళ్లు తుడుస్తూ నేనున్నానంటూ భరోసా ఇస్తున్న యువనేత
- వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇబ్బందులు ఎదుర్కొన్నామని బాధితుల ఆవేదన
- 20వ రోజు ప్రజాదర్బార్‌కు భారీగా తరలిరాక

4లో..

“సమస్యలు పరిష్కారం కాక వైసీపీ ఐదేళ్ల పాలనలో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెళ్లదీసిన బాధితులకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ “ప్రజాదర్బార్” భరోసా ఇస్తోంది. ప్రజల విన్నపాల పట్ల తక్షణమే స్పందిస్తున్న యువనేత.. పలు సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నారు.”



ప్రతిపక్ష హెూదాపై హైకోర్టుకు జగన్, స్పీకర్‌కు నోటీసులు

3లో



ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని 1వ తేదీ ఉ.6గంటలకే ప్రారంభించాలి

3లో



లెక్కల టీచర్ కాదు.. కామపిశాచి

4లో



సైబర్ నేరగాళ్లకు వృద్ధులే టార్గెట్

7లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 31, జులై 2024



# 'పువ్వు'కు 'సంఘ' సంస్కరణ?

(మొదటిపేజీ తరువాయి..)

ఆరెస్సెస్ జారండ్ వేదికగా సుదీర్ఘ ప్రణాళిలకు ఊపిరిపోసింది. ఆ ప్రకారంగా ఇకపై పార్టీలో వ్యక్తుల ప్రాధాన్యతకు తెరదించి, సంఘ సిద్ధాంతాలకు ప్రాణం పోసే తిరుగులేని ప్రణాళికకు సంఘ్ నాయకత్వం తెరలేపింది. అందులో తొలి అడుగుగా, పార్టీలో కొత్తగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హెూదాను సృష్టించేందుకు సిద్ధమవుతోంది.

గత పదేళ్ల నుంచి మోదీ-అమిత్‌షా చుట్టూ తిరిగిన బీజేపీ.. ఇకపై పూర్తిస్థాయిలో ఆరెస్సెస్ అడుగుజాడల్లో నడవనుంది. అందుకు ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో తగిలిన దెబ్బే కారణంగా కనిపిస్తోంది. ఆమేరకు ఇటీవల జార?ండ్‌లో మూడురోజుల పాటు జరిగిన ఆరెస్సెస్ ప్రముఖులతో కూడిన 15మంది 'టోలి' (టీమ్) సభ్యులు, వివిధ క్షేత్రాల ప్రముఖుల భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.



ఆ ప్రకారంగా..పార్టీలు మారకుండా, తొలి నుంచీ నిబద్ధతతో పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తల వివరాలు సేకరించాలని తీర్మానించారు. అందులో కొద్దిమేరకు ఆర్థికబలం ఉన్న వారిని గుర్తించి, ఇకపై ఏ పదవులకైనా వారికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. అందుకోసం ఇన్చార్జిలను నియమించనున్నారు. ఆ డేటాబేస్ కోసం ఇతరులపై ఆధారపడకుండా, ఇన్చార్జులే నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి, పనిచేస్తున్న కార్యకర్తల వివరాలు నమోదు చేసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

కాగా గత పదేళ్ల నుంచి బీజేపీలో సర్వం తామై వ్యవహరిస్తున్న మోదీ-అమిత్‌షాల మనోభావాల మేరకు జరుగుతున్న, పార్టీ అధ్యక్ష నియామకాల పద్ధతిని సమూలంగా మార్చి.. ఎంపిక ప్రక్రియను ఎన్నికల ప్రక్రియగా మార్చడం ద్వారా, పనిచేసే కార్యకర్తలకు ఒక ఉత్సాహ సంకేతం ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. జాతీయ-రాష్ట్ర అధ్యక్షులు-ముఖ్యమంత్రుల ఎంపికను.. ఇకపై సంఘ్ పూర్తిగా పర్యవేక్షించనున్నట్లు సమాచారం. అంటే పదేళ్ల క్రితం మర్చిపోయిన ఆర్గనైజేషన్‌ను మళ్లీ పట్టాలకెక్కిస్తున్నారన్నమాట. అయితే ఈ ప్రక్రియ అటు మోదీకి సైతం అంగీకారయోగ్యమైన పద్ధతిలో నిర్వహిస్తారని సంఘ్ వర్గాలు చెబుతున్నాయి.

ఇప్పటివరకూ జాతీయ అధ్యక్షుల నుంచి, రాష్ట్ర అధ్యక్షుల నియామకాలన్నీ మోదీషా నిర్ణయం ప్రకారమే జరుగుతుండటంతో, సంఘ్ ప్రమేయం-ప్రాధాన్యం తగ్గిందన్న భావన బలపడింది. సంస్థాగతంగా కొన్ని సీట్లు-పలు రాష్ట్రాల్లో పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ, సైద్ధాంతికంగా పార్టీకి నష్టం జరిగిందన్న భావనను గుర్తించింది. నిజానికి మోదీ-అమిత్‌షా రాకముందు పార్టీపై సంఘ్‌కు ఉన్న పూరితస్థాయి పట్టు.. వారిద్దరి రాకతో సడలిపోయి, అన్ని నిర్ణయాలూ వారిద్దరి మనోభావాల మేరకే జరుగుతుండంతో.. సంఘ్ పార్టీని శాసిస్తోందా? పార్టీనే సంఘ్‌ను శాసిస్తోందా? అన్న సైద్ధాంతిక చర్చ కూడా వివిధ క్షేత్రాల్లో వినిపిస్తోంది. ఇప్పుడు దానిని సరిదిద్దడం ద్వారా.. మళ్లీ బీజేపీని కార్యకర్తల పార్టీగా మార్చాలన్న తపన సంఘ్‌లో కనిపిస్తోంది.

అదే సమయంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన రకరకాల నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా, తొలి నుంచీ పని చేస్తున్న వారికి ప్రాధాన్యం తగ్గిన ఫలితంగా, సంఘ్ భావ జాలం ప్రజల్లోకి వెళ్లడం లేదని గ్రహించినట్లు సమాచారం. కొత్త నేతల రాకతో పాత నేతలంతా స్తబ్దతగా ఉండటంతో పాటు, తెరమరుగైన వాస్తవాలను గుర్తించింది.

సైద్ధాంతిక పునాదుల మీద నిర్మించిన బీజేపీ.. ఫక్తు రాజకీయపార్టీ దిశగా వెళుతుండటంపై, ఆందోళన వ్యక్తమవుతున్న విషయాన్ని కూడా సంఘ్ గుర్తించినట్లు తెలుస్తోంది. ఇటీవలి పార్లమెంటు ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడం వల్లనే...ప్రాంతీయ పార్టీలపై ఆధారపడి మనగుడ సాగించాల్సిన వచ్చిందన్న వాస్తవ భావన, జారండ్ 'టోలి' భేటీలో వ్యక్తమయినట్లు సమాచారం.

దానితోపాటు.. ఇటీవలికాలంలో కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ, ఆరుగురు గుజరాతీలే దేశాన్ని నడిపిస్తున్నారంటూ.. తరచూ చేస్తున్న విమర్శలను సైతం గుర్తించిన సంఘ్.. అది కాంగ్రెస్ భవిష్యత్తులో బీజేపీపై చేసే యుద్ధ వ్యూహంగా గ్రహించింది. దేశాన్ని గుజరాత్ శాసిస్తోంది. గుజరాత్‌ను దేశంపై రుద్దుతున్నారన్న అపప్రదకు తెర దించి, పార్టీకి మళ్లీ మునుపటిలా సైద్ధాంతిక సొబగులు అద్దేందుకు సంఘ్ నడుంబిగించింది. ఫలితంగా ఇకపై టీమ్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా, పార్టీని మరో పదేళ్లు బతికించాలన్న లక్ష్యంతో ఆరెస్సెస్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

అందులో భాగంగా పార్టీలో ఇప్పటివరకూ లేని, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని సృష్టించాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు సమాచారం. ఆయన పనితీరును బట్టి నవంబర్-డిసెంబర్‌లో రాజీనామా చేయనున్న నడ్డా స్థానంలో నియమించాలా? లేక మరొకరి నియమించాలా అని నిర్ణయించనున్నారు. ఆ ప్రకారంగా వినోద్ తారడే, సునీల్ బన్సల్, యుపి ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యలో ఒకరిని జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించవచ్చని తెలుస్తోంది. త్వరలో జరగనున్న 3 రాష్ట్రాల ఎన్నికల్లోగానే వర్కింగ్ ప్రెసిడెంట్‌ను నియమించవచ్చంటున్నారు.

ఇక వివిధ పార్టీల నుంచి చేరిన నాయకులకు ప్రాధాన్యం తగ్గించి, తొలి నుంచీ పార్టీలో పనిచేస్తున్న వారికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ధయించింది. అయితే దక్షిణాదిలో మాత్రం ఇతర పార్టీల నుంచి చేరిన వారిని జిల్లా అధ్యక్ష పదవులకే పరిమితం చేసి, రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు మాత్రం తొలి నుంచీ బీజేపీలో పనిచేస్తున్న వారికే ఇవ్వాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు సమాచారం. దీనివల్ల సంఘ్ సిద్ధాంతాల మేరకు పార్టీ నడుస్తుందే త ప్ప, ఫక్తు రాజకీయపార్టీ కోణంలో నడవదన్న అంచనా వ్యక్తమవుతోంది.

బహుశా ఈ కారణం వల్లనే.. తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎంపిక పెండింగ్‌లో పడినట్లు కనిపిస్తోంది. ఇతర పార్టీల నుంచి వచ్చిన ఈటల, ధర్మపురి అర్వింద్, డికె అరుణ పేర్లపై సంఘ్ ఆసక్తిచూపించడం లేదని, ఆర్గనైజషన్‌లో పనిచేస్తూ సంఘ మూలాలున్న వారికే పట్టం కట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఏపీలో కూడా ఎప్పుడైనా అధ్యక్ష పదవిలో మార్పు ఉండవచ్చంటున్నారు.

# ఇండియా కూటమికి వైసీపీ అవసరం లేదు

**- మీడియాతో కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్**

**అమరావతి, మహానాడు:**

ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసింది ఆ రెండు కుటుంబాలే అని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. తెలంగాణలో ఒక కుటుంబం, ఆంధ్రప్రదేశ్ లో ఒక కుటుంబం వల్ల తెలుగు ప్రజల ప్రతిష్ట బాగా దిగజారిందన్నారు. ఆ రెండు కుటుంబాలకు అధికార



దాహం, ధన దాహం ఎక్కువ అని తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల గురించి ఎద్దేవా చేశారు. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ... తెలంగాణలో 4 కోట్ల ప్రజలు, 5 కోట్ల ఆంధ్రులు నష్టపోయారు. తెలంగాణలో ఒక కుటుంబం పదేళ్లు అధికారంలో ఉంది. వేల కోట్లు సంపాదించారు. నేడు ఆయన కూతురు జైల్లో ఉంది. రెండో కుటుంబం ఆంధ్రప్రదేశ్లో పదేళ్లకు పైగా అధికారంలో ఉంది. వేల కోట్లు సంపాదించారు. తెలుగు ప్రజలు నష్టపోయారు. ఆంధ్రప్రదేశ్ అప్పుల్లో కూరుకు పోయిందన్నారు.

### ఇండియా కూటమికి వైసీపీ అవసరం లేదు.

జగన్ చెల్లెలు ఆయన్ని ప్రతిరోజూ విమర్శిస్తోంది. మోడీయే పోలీసులకు చెప్పి, పర్మిషన్ ఇప్పించి, ఢిల్లీలో జగన్ చేత ధర్నా చేయించారు. మోడీ, జగన్ ట్రిక్కులు మాకు బాగా తెలుసు. ఆంధ్రప్రదేశ్ లో దళితులు 20 శాతం ఉన్నారు. ఎస్సీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసింది జగనే. ఎస్సీలకు రావాల్సిన రుణాలను ఆపి, జగన్ పతనమయ్యాడు. దళితులకు న్యాయంగా రావాల్సిన ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులను వెంటనే ఇవ్వాలని చంద్రబాబును డిమాండ్ చేశారు.

### ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అధ్వానం

జగన్ 7 లక్షల కోట్లు అని అంటాడు. కాదు 13.5 కోట్లు అని మంత్రి పయ్యావుల కేశవ్ అంటున్నాడు.రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ అధ్వానంగా తయారైంది. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటలైనా అధికారులు ఆఫీసుకు రాలేదు. తాళాలు తియ్యలేదు. గత ఆదివారం మదనపల్లికి వెళ్లాను. అక్కడ పరిస్థితి చాలా ఘోరంగా ఉంది.

వేల ఎకరాలు ఎస్సీల భూములను లాక్కునే దానికి కుట్రతో ఫైళ్లను కాల్చేశారు. బీరువా లోపల ఫైళ్లు లేదు. 7 లీటర్ల డీజిల్, కిటికీ దగ్గర కొత్త అగ్గిపెట్టె ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మదనపల్లి ఫైల్స్ కేసులో పోలీసులు, మరియు రెవెన్యూ అధికారులను నేను అభినందిస్తున్నాను. ఎవరు చేసినా.. ఎంత పెద్ద వారైనా శిక్షకు అర్హులే.

రెవెన్యూ వ్యవస్థను జగన్ పాడు చేశాడు. పాత రెవెన్యూ వ్యవస్థను తిరిగి తీసుకురావాలని చంద్రబాబును డిమాండ్ చేస్తున్నా. రైతుల పాసుపుస్తకాలపై రాజముద్ర ఉండాలి. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉయ్యాల రామకృష్ణారావు, పూల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## 12 రోజుల్లోనే

# 12 వేల కోట్లు




(మొదటిపేజీ తరువాయి..)

పట్టిందని అన్నారు. రైతుల సంక్షేమ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరు శంకించ లేరని, తమ ప్రభుత్వ ప్రణాళికలను ఎవరూ ప్రశ్నించలేరంటూ సవాలు విసిరారు.

ఏకకాలంలో రూ.31 వేల కోట్లు కేటాయించి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే కొత్త రికార్డు సృష్టించిందని అన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని అన్నారు.

సాధారణంగా ఎన్నికలు వచ్చినప్పుడే కొన్ని పార్టీల నేతలకు రైతులు గుర్తుకు వస్తారని సీఎం అన్నారు. కానీ ఇప్పుడేం ఎన్నికల్లేవని, ఓట్లు లేవని.. రాజకీయ ప్రయోజనాలు కాదు.. తమకు రైతుల ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు.

అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా.. మంగళవారం మధ్యాహ్నం అసెంబ్లీ ప్రాంగణం నుంచే రైతు రుణమాఫీ రెండవ విడుత నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, కౌన్సిల్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలందరి సమక్షంలో పలువురు రైతులకు చెక్కులు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు.

ఇదే వేదిక నుంచి రెండో విడతగా రాష్ట్రంలో లక్షన్నర లోపు పంట రుణాలున్న రైతులందరి రుణాలను మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. మొత్తం 6.40 లక్షల మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6198 కోట్లు జమ చేస్తున్నామని చెప్పారు. రుణవిముక్తి పొందిన లక్షలాది రైతులు తమ ఇండ్లలో పండుగ చేసుకుంటుంటే తమ జన్మ ధన్యమైందని అన్నారు.

రైతు రుణమాఫీ పథకంలో భాగంగా జులై 18న తొలి విడతగా లక్ష రూపాయల లోపు రుణాలున్న రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 11 లక్షల మంది రైతులకు రూ.6098 కోట్లు మాఫీ చేసింది. పన్నెండు రోజుల వ్యవధిలోనే రెండో విడతగా మరో రూ.6198 కోట్లు విడుదల చేసింది.

అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలతో పాటు సీపీఐ, బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా ఈ వేడుకలో పాలుపంచుకున్న నేతలందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.

వ్యవసాయం దండుగ కాదు.. పండుగ చేసి చూపిస్తామని 2022 మే 6వ తేదీన కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ చేసిందని సీఎం గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులు సంతోషంగా ఉండాలని అధికారంలో చేపట్టిన ఎనిమిది నెలల్లోనే రైతు రుణమాఫీ అమలు చేశామని చెప్పారు.

దేశంలో కొన్ని కార్పొరేట్ సంస్థలు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొని, దివాళా తీసినట్లు మోసం చేశాయని అన్నారు. గడిచిన పదేండ్లలో బ్యాంకులకు దాదాపు రూ. 14 లక్షల కోట్లు ఎగవేశాయని అన్నారు. పది మందికి అన్నం పెట్టే రైతులు మాత్రం పంట దిగుబడి రాక, గిట్టుబాటు ధర లేక అప్పులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

ఆత్మ గౌరవం దెబ్బతిని కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డ విషాద ఘటనలు చోటు చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రైతుల కుటుంబాల్లో విషాదం ఉండకుండా ఆనందం నింపాలని రూ.రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.

గత ప్రభుత్వం రూ.లక్ష రైతు రుణమాఫీ కూడా సరిగ్గా చేయలేక పోయిందని, మొదటి సారి అధికారంలో ఉన్నపుడు నాలుగు విడతల్లో మాఫీ చేస్తే.. రైతులు తమ అప్పుకు మించి మిత్తీలు కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని గుర్తు చేశారు. రెండో సారి అదే హామీతో అధికారంలో వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.19 వేల కోట్లు ఇస్తామని చెప్పి, రూ.12 వేల కోట్లు విడుదల చేసిందని అన్నారు. దాదాపు రూ.7 వేల కోట్లు రైతులకు రుణ మాఫీ చేయకుండా ఎగవేసిందని అన్నారు.

అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు తమను అవహేళన చేశారని అన్నారు. శాపనార్థాలు పెట్టారని గుర్తు చేశారు. కానీ తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆగస్ట్ నెలలోగా రుణమాఫీకి ప్రణాళిక ప్రకారం నిధులను సమీకరించిందని చెప్పారు. ఇది తమ ప్రభుత్వం చిత్తశుద్ధి, నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి దేశంలోనే హరిత విప్లవం తీసుకు వచ్చారని, జైజవాన్, జై కిసాన్ నినాదాలతో దేశ భద్రత, ఆహార భద్రతకు అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చిందని గుర్తు చేశారు. రైతులకు మేలు చేసేందుకే భాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టులు నిర్మించిందని, పేద రైతులకు తక్కువ వడ్డీలకు రుణాలు ఇచ్చేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయికరణ చేసిందని, , సోనియా గాంధీ నేతృత్వంలోని మన్ మోహన్ సింగ్ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తెచ్చిందని, రూ.72 వేల కోట్ల రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు.

విత్తనాలు, ఎరువుల సబ్సిడీ, ఉచిత విద్యుత్తు, పంటల బీమా, మద్దతు ధరలను అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అప్పుడు .. ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతి అని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లోనే లక్షన్నర లోపు రైతు రుణాలను మాఫీ చేశామని, అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామని భరోసా ఇచ్చారు.

గత ప్రభుత్వం అప్పుల పాల్జేసి తెలంగాణను తాకట్టు పెట్టిందని ముఖ్యమంత్రి అన్నారు. తాకట్టు నుంచి తెలంగాణను విడిపించి, రుణాల భారం తగ్గించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పులకు తమ ప్రభుత్వం ఈ ఎనిమిది నెలల్లో రూ.43 వేల కోట్లు కిస్తీలు చెల్లించిందని చెప్పారు. కేవలం 12 రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.12 వేల కోట్లకుపైగా నిధులు జమ చేసిన ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఆర్థిక శాఖ అధికారుల బృందానికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

అటు రైతు రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల లోపు ఉచిత గృహ విద్యుత్తు, రూ.500కు గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసి చిత్తశుద్ధి చాటుకున్నామని అన్నారు.

# భట్టన్న.. భలే గట్టన్న!

(మొదటిపేజీ తరువాయి..)

ప్రసంగించారు. ఈ ఆరు నెలల్లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క క్రమం తప్పకుండా పెన్షన్లు ఇస్తున్నారు, ఫీజు రీయింబర్స్ మెంట్ చేసిండు, ఆర్టీసీ బస్సులో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం ఇస్తున్నాడు, రాజీవ్ ఆరోగ్యశ్రీని అమలు చేసిండు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందుబాటులోకి తెచ్చిండు, ఇందిరమ్మ ఇల్లు కట్టడానికి అనుమతి ఇచ్చాడు. ఇన్ని చేసి ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తారీఖున 5వేల కోట్లు జీతాలు చెల్లిస్తున్నాడు. ప్రభుత్వంలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ప్రతినెల మొదటి తారీకున పెన్షన్లు చెల్లిస్తున్నారు. అంగన్వాడి నుంచి ఆశా వర్కర్ల వరకు ప్రతి నెల మొదటి వారంలో బకాయిలు లేకుండా చెల్లిస్తూ ఈ ప్రభుత్వంపై విశ్వాసం కలిగేట్లు చూసుకుంటున్నారు.

ఇన్ని కార్యక్రమాలు ఆగకుండా చూసుకుంటూ ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ అధిగమించుకుంటూ ముందుకు వెళ్తున్నారు. పోయిన ఆయన చేసిన 43 వేల కోట్ల అప్పులు చెల్లించుకుంటూ.. ఈనాడు రైతుల కోసం రెండు విడతల్లో సరిగ్గా 12 రోజుల్లో 12.50 కోట్లు చెల్లించి నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారిని, వారి సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వారందరి సహకారంతోనే ఏకకాలంలో రైతు రుణమాఫీ వంటి గొప్ప కార్యక్రమం పూర్తి చేయగలుగుతున్నాం అన్నారు.

## బ్రాయిలర్ చికెన్‌లో క్యాన్సర్ కారకమైన

# ఆర్సెనిక్ రసాయనం

(మొదటిపేజీ తరువాయి..)

తప్పవు. వారానికి ఒకటి రెండుసార్లు చికెన్ కర్రీ వండుకుంటే పర్వాలేదు గానీ వారంలో నాలుగైదు సార్లు లేదా వారమంతా చికెన్ తింటే కచ్చితంగా ప్రమాదమే.

అసలు చికెన్ ఎక్కువగా తింటే వచ్చే సమస్యలేంటో చకచకా తెలుసుకుందాం. ప్రాసెసింగ్ మాంసం కంటే చికెన్ వండుకొని తినడం చాలా మంచిది. అందులో సి బి విటమిన్లు ఉంటాయి. ఫోలేట్ సెలీనియం, కాల్షియం, ఐరన్, జింక్, మెగ్నీషియం,



ఫాస్ఫరస్, పొటాషియం ఉంటాయి. అయితే చికెన్ కంటే చేపలు తాజా పండ్లు, కూరగాయలు తినడం ఎంతో మంచిది అంటున్నారు. రోజుకి 170 గ్రాముల కంటే ఎక్కువ మాంసం తినకూడదని అంటున్నారు. అంతకంటే ఎక్కువ తింటే ఫుడ్ పాయిజనింగ్, డెలియా, క్యాన్సర్ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉందంటున్నారు. చికెన్‌ను తెచ్చిన వెంటనే 23 గంటల్లో వండుకోవాలి.

అలా కాకుండా ఫ్రిజ్‌లో పెట్టి అమెరికన్ల లాగా వారమంతా కొద్ది కొద్దిగా వండుకుంటూ ఉంటే ఈలోగా బ్యాక్టీరియా పెరిగి ఏదో ఒకరోజు పొట్టలో తేడా కొట్టేస్తుంది. ఆసుపత్రిపాలు కావాల్సి ఉంటుంది. అమెరికాలో ప్రతి ఆరుగురిలో ఒకరికి ఫుడ్ పాయిజన్ సమస్య కామన్ గా ఉంటుంది.

ఈ కొలి బ్యాక్టీరియా చికెన్ పై ఉంటుందని తేల్చారు. నిల్వలపై మాత్రమే ఉంటుంది. ఫారం కోళ్లకు మొక్కజొన్న ఎక్కువగా వేస్తారు. ఇది చికెన్‌లో కొవ్వు బాగా పెంచుతుంది. ఈ చికెన్ మనం తింటే మనకు అదే కొలెస్ట్రాల్ పట్టుకుంటుంది. చికెన్ కొద్దిగా తింటే బరువు తగ్గొచ్చు. అదే చికెన్ ఎక్కువగా తింటే బరువు పెరుగుతారు.

కొన్ని దేశాల్లో కోళ్లు లావుగా త్వరగా పెరిగేందుకు వాటికీ యాంటీవయోటిక్ ఇంజక్షన్లు ఇస్తున్నారు. అలా పెరిగిన కోడి విషంతో సమానం. మనక్కూడా ఫారాల్లో రైతులు అంతటి దారుణాలకు పాల్పడలేదు. మొక్కజొన్నతోనే పెంచుతున్నారు. కానీ విదేశీ కంపెనీల రెస్టారెంట్ లో మాత్రం విదేశీ కోళ్ల మాంసం లభిస్తాయి.

టెస్ట్ కోసం తిన్నారంటే ఆరోగ్యం అటకెక్కినట్లే. క్యాన్సర్ వచ్చే రిస్క్ ఎక్కువగా ఉంటుంది. చికెన్ ఎప్పుడు తిన్నా కర్రీ లు చేసుకొని తినడం మేలు. ఫ్రై చేసుకొని అస్సలు తినకూడదు. ఎందుకంటే చికెన్ బాగా ఎక్కువగా ఫ్రై అయితే అది మన బాడీలోకి వెళ్లి క్యాన్సర్ సోకేందుకు కారణమవుతుందని పరిశోధనలు తేల్చాయి.

ఎప్పుడో ఒక సారి ఫ్రై తింటే తప్పు లేదు కానీ రోజు అదే పనిగా తింటే క్యాన్సర్ ముప్పు తప్పదు. కోళ్లకు పెట్టే ఆహారంలో ఆర్సెనిక్ అనే విష రసాయనం ఉంటుంది. దీనివల్ల కోళ్లు మంచి కలర్‌లోకి వస్తాయ్. దిట్టంగా పెరుగుతాయి. అడుగు తీసి అడుగు వేయలేనంత లావుగా అవుతాయి. కానీ ఆ కోళ్లను మనం ఎక్కువగా తింటే గుండె జబ్బులు డయాబెటిస్, నరాల బలహీనత, క్యాన్సర్ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. సూపర్ మార్కెట్‌లో నిల్వ ఉంచే 50% చికెన్లో ఆర్సెనిక్ ఉంటుంది

3

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 31, జూలై 2024

# ప్రతిపక్ష హెూదాపై హైకోర్టుకు జగన్, స్పీకర్‌కు నోటీసులు




అమరావతి,మహానాడు:

అసెంబ్లీలో తమకు ప్రతిపక్ష హెూదా కల్పించాలని కోరుతూ హైకోర్టునుమాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

జగన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జగన్ పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేయాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు, అసెంబ్లీ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది.

ప్రతిపక్ష హెూదాకు సంబంధించిన రూల్ పొజిషన్ వివరాలను న్యాయస్థానం ముందు పెట్టాలని వెల్లడించింది. తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేసింది.

# జార్ఖండ్ రైలు ప్రమాదంలో ఇద్దరు మృతి

- 20 మందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

రాంచీ,మహానాడు:

ఝార్ఖండ్‌లోని చక్రధర్‌పూర్ వద్ద హావ్‌డా–సీఎస్ఎంటీ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి రైల్వే అధికారులు చేరుకున్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని, సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని వివరించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పింది. అయితే ఈ ప్రమాదంలో గాయపడిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సౌత్ ఈస్ట్ రైల్వే డివిజన్‌లోని ఉన్న తాధికారి పేర్కొన్నారు.



# రైతులు పన్నులు కట్టలేదని నేను ఎక్కడైనా అన్నానా?

- అనని మాటలు అన్నట్లుగా మీరు సభలో ఎలా మాట్లాడతారు?
- ఆడవాళ్ళని కూడా చూడకుండా చెట్లకు కట్టేసి కొట్టించిన చరిత్ర మీది
- మీరు కూడా పోడు వ్యవసాయం గురించి మాట్లాడు తున్నారా?
- పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్

హైదరాబాద్,మహానాడు:

పల్లా రాజేశ్వర్ రెడ్డి నేను అనని మాటలు అన్నట్టుగా ప్రస్తావిస్తూ సభను, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించవద్దు. రైతులు పన్నులు కట్టలేదని నేను ఎక్కడైనా అన్నానా? నేను అనని మాటలు అన్నట్లుగా మీరు సభలో ఎలా మాట్లాడు తారు? సభను, ప్రజలను ఎలా తప్పుదోవ పట్టిస్తారు?



ప్రజల పన్నుల చేత వచ్చిన సొమ్మును నాలుగు గోడల మధ్యన, గడీల మధ్యన కూర్చొని రాసుకొని గుట్టలకు చెట్లకు కాలువలకు రియల్ ఎస్టేట్ భూములకు కాకుండా పంటలను పండించే రైతులను ప్రోత్సహించే విధంగా ప్రజల సొమ్మును పంపిణీ చేస్తామని చెప్పాం

20 నుంచి 25 వేల కోట్ల రూపాయలు రైతుబంధు పేరిట కేటాయించి చెట్లకు గుట్టలకు వ్యవసాయం చేయని వారికి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఆ పథకం పేరిట పంపిణీ చేశారు మేం అలా చేయకుండా ఎలా పంపిణీ చేద్దామని ప్రజల వద్దకే వెళ్ళాము.

ప్రభుత్వానికి వస్తున్న ఖజానా ప్రజల చెమట, ప్రజల స్వేదం, ప్రతి పైసను అర్థవంతంగా ఖర్చు చేయాలనేది మా ప్రభుత్వ లక్ష్యం మీలాగా దుర్వినియోగం చేయాలని మేము అనుకోవడం లేదు.పదేళ్లు అధికారంలో ఉండి పోడు భూములకు పట్టాలు ఇవ్వని బీఆర్ఎస్ సర్కారు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు

గిరిజన సోదరులు అడవిలోకి పంటలు పండించుకోవాలని వస్తే పోలీసులను పంపించి ఆడవాళ్ళని కూడా చూడకుండా చెట్లకు కట్టేసి కొట్టించిన చరిత్ర మీది. అలాంటి మీరు కూడా పోడు రైతుల గురించి పోడు వ్యవసాయం గురించి మాట్లాడుతున్నారా?

## ఇది సభ నా? బస్టాండా?

- బిఆర్ఎస్ శాసన సభ్యులు సభలో ప్లకార్డులు పట్టుకుని చప్పట్లు కొట్టడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభ్యంతరం

హైదరాబాద్,మహానాడు:

ఇది సభనా? బస్టాండా? సభలో వెల్‌లోకి వచ్చి చప్పట్లు కొట్టడం ఏంటి అధ్యక్షా? మంత్రులుగా పనిచేశారు వీరు, ఇదేం పద్ధతి? పదేండ్లు మేము ప్రతిపక్షంలో ఉన్నాం. ఒక్క రోజైనా ఇలా సభ మర్యాదలను అగౌరవ పరిచే విధంగా మేము చేశామా? సభలో వెల్‌లోకి వచ్చి చప్పట్లు కొట్టడం, ప్లకార్డులు ప్రదర్శించడం కరెక్ట్ కాదు. సభ సంప్రదాయాలను మంట కలిపే విధంగా ఇలా వ్యవహరించడం సరికాదు. ప్రజలు ఇప్పటికే వారికి (బిఆర్ఎస్) బుద్ధి చెప్పారు. బుద్ధి తెచ్చుకొని వారిని సీట్లల్లోకి వెళ్లి కూర్చోమని చెప్పండి అధ్యక్షా..

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని 1వ తేదీ ఉ.6గంటలకే ప్రారంభించాలి

- ఆగస్టు నెలకు 64.82లక్షల పింఛన్లకు రూ.2737.41 కోట్లు విడుదల
- 1వ తేదీనే 96శాతం పంపిణీ,2వ తేదీతో నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి
- పింఛన్ల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలక్టర్లు పాల్గొనాలి
- పింఛన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించండి
- గత నెలలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

అమరావతి,మహానాడు:

ఆగస్టు 1వ తేదీన ఉదయం 6గం.లకే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు 1వతేదీనే 96శాతం పైగా పింఛన్ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు.

పింఛన్ల పంపిణీపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు నెలకు సంబంధించి 64 లక్షల 82 వేల 52 వివిధ రకాల పింఛన్లు పంపిణీకి రూ.2737.41 కోట్లను విడుదల చేయడం జరిగిందని ఈ మొత్తాన్ని బుధవారం మధ్యాహ్నంలోగా డ్రా చేసేందుకు ఎల్డియంలతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు.

గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది 1వతేదీ ఇంటింటా వెళ్ళి 96 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని,2వతేదీన నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు.ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు.

పింఛన్ల పంపిణీకి సంబంధించి జూలై నెలలో పశ్చిమ గోదావరి, కడప, అనంతపురం జిల్లాల్లో జరిగిన సంఘటనలు పున రావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.



ఆ సంఘటనలకు సంబంధించి బాధ్యులపై ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వారిని విధుల నుండి సస్పెండ్ చేసినందున, తదపురి క్రమశిక్షణా చర్యలు కూడా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫించన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని సిఎస్ స్పష్టం చేశారు.

వర్చువల్‌గా పాల్గొన్న రాష్ట్ర పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ ఫించన్ల పంపిణీకి సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే జిల్లా కలక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేశామని వివరించారు.

జూలై మాసంలో పింఛన్ల పంపిణీకి సంబంధించి సర్వర్ డౌన్ కావడంతో ఆధార్ అథంటికేషన్లో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, వాటిని అధికమించేందుకు యుఐడిఎఐ అధికారుల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో సెర్ప్ సిఇఓ జి.వీరపాండ్యన్,ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, జిల్లా కలక్టర్లు,డిఆర్డిఏ పిడిలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజే రాష్ట్రంలో నాలుగు అత్యాచారాలు సిగ్గుచేటు

- వరుస అత్యాచార ఘటనలపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,మహానాడు:

ఈ ఒక్కరోజే రాష్ట్రంలో నాలుగు అత్యాచారాలు జరగడం బాధాకరం. సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి. మహిళలకు భద్రత కరువైందని, పెరిగిన అత్యాచారాల గురించి అసెంబ్లీలో మాట్లాడి 48 గంటలు కూడా కాలేదు. చట్టాలు చేసే అసెంబ్లీలో మనం ఉండి ఎందుకనే స్వీయ ప్రశ్న వేసుకోవాల్సిన తరుణం. మహిళా భద్రతకు చిరునామాగా ఉన్న తెలంగాణలో ఇలాంటి ఘటనలు వరుసగా జరగటం ఆందోళనకరం.



1. వనస్థలీపురం పిఎస్ పరిధిలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌పై సామూహిక అత్యాచారం
2. ఓయూపిఎస్ పరిధిలో ప్రయాణీకురాలిపై ఆర్టీసీ బస్సు డ్రైవర్ అఘాయిత్యం
3. నల్లగొండ జిల్లా శాలిగౌరారంలో దివ్యాంగ మహిళపై అత్యాచారం
4. నిర్మల్ నుండి ప్రకాశం వెళు ,న్న ట్రావెల్స్ బస్సులో మహిళపై అత్యాచారం చేసిన డ్రైవర్

అత్యాచార బాధితులను భరోసా కల్పించాలని, నిందితులను గుర్తించి కఠిన శిక్ష పడేలా చేయాలని, ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా మహిళా భద్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# సమగ్ర రీసర్వేపై చంద్రబాబు యూ టర్న్

- మొన్న రద్దు.. నిన్న కొనసాగిస్తామని ప్రకటన
- చంద్రబాబుది నిత్యం అబద్ధాల పాలన
- మాజీ మంత్రి అంబటి రాంబాబు

తాడేపల్లి,మహానాడు:

నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. ముఖ్యంగా ఎన్నికల ప్రచార సమయంలో రాష్ట్రంలో భూముల సమగ్ర రీసర్వేను, ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తీవ్రంగా తప్పు పట్టిన చంద్రబాబు.. ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారని మాజీ మంత్రి రాంబాబు గుర్తు చేశారు.

భూములు, గనులు, సహజ వనరుల దోపిడి జరిగిందంటూ ఇటీవల శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు.. రాష్ట్రంలో భూముల రీసర్వేను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి.. కొద్ది రోజుల్లోనే యూటర్న్ తీసుకున్నారని ఆయన ఆక్షేపించారు. స్వప్రయోజనాల కోసం ఎప్పటికప్పుడు నిర్ణయాలు మార్చుకోవడం చంద్రబాబు నైజం అని ఆయన అన్నారు.ఎన్నికల ముందు గొప్పగా ప్రకటించిన హామీలు.. ముఖ్యంగా సూపర్ సిక్స్‌ను అమలు చేయలేక.. శ్వేతపత్రాల పేరుతో కాలయాపన చేస్తూ..గత తమ ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని ఆయన ఆక్షేపించారు.

నాలుగు వేల పెన్షన్ ఇస్తామని చెప్పి, ఒక నెల మాత్రమే ఇచ్చారని.. ఇప్పుడు అనర్హులు చాలా మంది ఉన్నారని, కొందరిని తీసేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెప్పారు. ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం సహాయం, మహిళలకు ఫ్రీ బస్, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ప్రతి ఇంట్లో నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి.. ఇవేవీ ఈ ఏడాది అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదని వెల్లడించారు.

తాము సూపర్‌సిక్స్ ప్రకటించామని, ఇప్పుడు వాటిని అమలు చేయాలంటే భయమేస్తోందని సీఎం చంద్రబాబు అసెంబ్లీలో చెప్పడం.. పథకాల అమలులో ఆయనకు చిత్తశుద్ధి లేదని చూపుతోందని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో భూముల సమగ్ర రీసర్వేపై చంద్రబాబు దారుణంగా దుష్ప్రచారం చేశారన్న అంబటి రాంబాబు.. గత ఎన్నికల సమయంలో ఆ కార్యక్రమంపై చంద్రబాబు చేసిన ప్రసంగాల వీడియోలు ప్రదర్శించారు. ఆ తర్వాత, శ్వేతపత్రం విడుదల సందర్భంగా.. రీసర్వే నిలిపేస్తామంటూ, ఈనెల 15న చంద్రబాబు చేసిన ప్రకటన వీడియో కూడా మాజీ మంత్రి ప్రెస్‌మీట్‌లో ప్రదర్శించారు.



'జగన్ చేపట్టిన భూముల సమగ్ర రీసర్వే లోపభూయిష్టమైందని, రైతులకు అన్యాయం జరుగుతుందని చెప్పిన నువ్వు ఎందుకు యూటర్న్ తీసుకున్నారు?. అలాంటప్పుడు వాస్తవాలు ఎందుకు గుర్తించలేదు?. అంటే మీకు కనీస అవగాహన లేదన్న విషమం అర్థమవుతోంది'..

## ఇది సీనియర్ ఐఏఎస్‌ల మాట:

దేశంలో నాడు బ్రిటిషర్ల పాలనలో 100 ఏళ్ల క్రితం భూముల సర్వే జరిగిందని, ఆ తర్వాత 100 ఏళ్లు.. అవే రికార్డులు కొనసాగాయని.. ఆ పరిస్థితుల్లో జగన్‌గారు, భూముల సమగ్ర రీసర్వేకు శ్రీకారం చుడుతూ, ఒక మహా యజ్ఞం తలపెట్టారని మాజీ మంత్రి వెల్లడించారు.

భూముల రీసర్వేను తప్పు బట్టి, మళ్లీ యూటర్న్ తీసుకుని, ఇప్పుడు కొనసాగిస్తామంటున్న చంద్రబాబు వైఖరిపై తనతో ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి మాట్లాడారన్న అంబటి రాంబాబు.. ఆయన ఏమన్నాడన్నది చెప్పారు.

'ఇతర దేశాల్లో భూవివాదాలు 3 శాతం మాత్రమే ఉంటాయి. అదే మన దేశంలో 60–70 శాతం ఉంటాయి. అవన్నీ క్లియర్ చేయడం కోసం రీసర్వే చేసి విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని సదుద్దేశంతో జగన్ గారు నాడు ప్రారంభిస్తే చంద్రబాబు, టీడీపీ నేతలు ఇష్టారీతిగా మాట్లాడారు. పైగా ఎవరైనా కోరుకుంటే మాత్రమే చేస్తామన్నారు. ఇప్పుడు మళ్లీ మాట మార్చారు'.. అని ఆ ఐఏఎస్ అధికారి చెప్పారని అంబటి వివరించారు.

'భూముల రీసర్వే కోసం ప్రభుత్వం 14,630 మంది సర్వేయర్లను నియమించింది. 17 వేల గ్రామాల్లో 2.26 కోట్ల ఎకరాల వ్యవసాయ భూములు, 13,371 గ్రామ కంఠాల్లోని 85 లక్షల ప్రభుత్వ, ప్రేవేట్ ఆస్తులు, 110 పట్టణ ప్రాంతాల్లోని 40 లక్షల ప్రభుత్వ, ప్రేవేట్ ఆస్తులు, 10 లక్షల ప్లాట్లలో సమగ్ర రీసర్వే ఈ కార్యక్రమ లక్ష్యం. మొత్తం మూడు దశల సర్వే కార్యక్రమంలో ఇప్పటికే రెండు దశలు పూర్తయ్యాయి. ఇప్పుడు మాత్రం మళ్ళీ రీసర్వే మేం చేస్తామంటున్నారు'.. అని అంబటి రాంబాబు తెలిపారు.

రీసర్వే కోసం అత్యాధునిక పరిజ్ఞానం ఉపయోగించడం వల్ల ఎర్రర్ కేవలం 5 సెం.మీ మాత్రమే ఉంటుందన్న ఆయన, ఇందుకు 75 బేస్ స్టేషన్లు ఏర్పాటు చేసి రోవర్లతో కొలిచే ప్రక్రియను తీసుకువచ్చామని గుర్తు చేశారు. అదే చైన్ పద్ధతిలో.. అంటే గొలుసుల పద్ధతిలో కొలిస్తే ఒక మీటర్ తేడా ఉండేదని, కానీ ఇప్పుడు కేవలం 5 సెం.మీ.కే అది పరిమితం అయిందని చెప్పారు. రీసర్వేలో భాగంగా హెలికాప్టర్‌లు, డ్రోన్‌లు కూడా వినియోగించామని వివరించారు.

ఈ సమగ్ర భూసర్వే రాష్ట్రవ్యాప్తంగా రెండు దశల్లో 6 వేల గ్రామాల్లో పూర్తయిందని, అందులో 4 వేల గ్రామాల్లో పాసు పుస్తకాలు ఇవ్వడం పూర్తి కాగా, మరో 2 వేల గ్రామాల్లో ఆ పని చేయాల్సి ఉందని, ఇంకా మిగిలిన గ్రామాల్లో డ్రోన్ సర్వే కూడా పూర్తయిందని.. ఆ విధంగా అన్నీ సక్రమంగా పూర్తి చేసిన తమ ప్రభుత్వం.. వివాద రహితంగా డిజిటల్ రికార్డులను అందుబాటులోకి తీసుకొచ్చిందని అంబటి వెల్లడించారు.

భూ సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలకు 50 ఏళ్ళపాటు సున్నా వడ్డీకే రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రతిపాదించారని గుర్తు చేసిన అంబటి.. భూముల రీసర్వేతో పాటు, ఇప్పుడు ఆ చట్టాన్ని కూడా అమలు చేయాల్సి ఉంది కాబట్టి.. ఇక్కడా యూటర్న్‌కు అవకాశం లేకపోలేదని తేల్చి చెప్పారు. చివరకు ఈ భూసర్వే విషయంలో జగన్ చెప్పిందే కరెక్ట్ అనేది అర్థమవుతుందని అంబటి అన్నారు.

మా పార్టీలో నెంబర్ టూ స్థానం కోసం అంతర్గత పోరు సాగుతోందని ఎల్లో మీడియా ఈనాడులో ఓ కట్టుకథ అల్లారన్న అంబటి రాంబాబు.. 'మా పార్టీలో నెంబర్ టూ ఉండరు. మా ఏకైక నాయకుడు జగన్ . ఆయన ఎవరికి ఏ పని అప్పజెబితే వారు ఆ పని చేస్తారని'.. స్పష్టం చేశారు.

తమ పార్టీపై ఎన్ని కుట్రలు చేసినా, అన్నింటినీ ఛేదించుకుని ముందుకు వచ్చిన శక్తి సామర్థ్యాలు జగన్‌కి ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పుడు కూడా పార్టీలో అనేక మందిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్న అంబటి.. ప్రభుత్వం ఎంత కక్ష సాధింపు చర్యలకు దిగినా.. తమ పార్టీలో ఎవరూ భయపడబోరని తేల్చి చెప్పారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com




డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 31, జులై 2024

# లెక్కల టీచర్ కాదు.. కామపిశాచి

- ఉపాధ్యాయురాలి వృత్తికే కళంకం
- శృంగార టీచర్ మాకొద్దంటూ రోడ్డెక్కిన విద్యార్థులు
- మదనపల్లిలో ఇదో మదనకామపాఠం

(జానకీదేవి, తణుకు)







**మదనపల్లి:** గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వరహ' అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తర్వాత గురువులదే విలువైన స్థానం. విద్యా బుద్ధులు నేర్పించి, వారిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాల్సిన ఉపాధ్యాయులు ఇప్పుడు వక్ర మార్గంలో నడుస్తున్నారు. పిల్లల్ని మంచి మార్గంలో నడిపించి, భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాల్సిన ఉపాధ్యాయలు.. విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వార్తల్లో నిలుస్తున్నారు.

తాజాగా అన్నమయ్య జిల్లాలోని మదనపల్లిలో కొంత మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఓ ఉపాధ్యాయురాలి విషయంలో రోడ్డుకెక్కారు. ఇలాంటి పంతులమ్మ మాకొద్దు అంటూ ఆందోళన చేస్తున్నారు. ఇంతకు ఆమె చేసిన తప్పేంటీ..? పిల్లలకు క్రమ శిక్షణ, అర్థమయ్యేలా పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయురాలు.. పడకటింటి పాఠాలు చెబుతోంది. ఈ విషయం తల్లిదండ్రుల వద్దకు వెళ్లడంతో రెండేళ్ల క్రితం ఆమెను తొలగించారు. ఇప్పుడు మళ్లీ ఆమె తిరిగి విధుల్లోకి చేరుతుందని తెలియడంతో ఆందోళన చేస్తున్నారు పేరెంట్స్.

ఆమె తిరిగి ఈ పాఠశాలకు వస్తే.. పెట్రోల్ పోసుకుని తగుల బెట్టుకుంటామంటూ నిరసనకు దిగారు. తల్లిదండ్రులే కాదూ విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా ఆమె రావడాన్ని స్వాగతించడం లేదు. తల్లిదండ్రులు చెబుతున్న వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లిలోని బాలాజీ ఉర్దూ పాఠశాలలో ముజాఫద్ నసీఫా అనే ఉపాధ్యాయురాలు రెండేళ్ల క్రితం ఆ పాఠశాలలో చేరింది. విద్యార్థులకు గణితం బోధించేది. కానీ ఆమె ఒక కామ పిశాచి. పాఠాలు మాటున.. శృంగార పాఠాలు నేర్పించేది.

తల్లిదండ్రులు బెడ్ రూంలో ఏం చేస్తారో వారికి వెల్లడించేది. ఎనిమిది నుండి పదో తరగతి విద్యార్థినులను బాత్రూమ్‌లో ఫోటోలు తీసి.. సైజులు, కొలతల గురించి వారితో చర్చించేది. అంతేనా ఈ ఫోటోలను వేరే వాళ్లకు షేర్ చేసేదన్న ఆరోపణ ఉంది. అప్పట్లో కో ఎడ్యుకేషన్ కావడంతో అబ్బాయి.. అమ్మాయిని పక్క పక్కనే నిలబెట్టి ఫోటోలు తీసేదని చెబుతున్నారు తల్లి దండ్రులు.

శుక్రవారం సివిల్ డ్రెస్ కావడంతో టాప్స్, లెగ్గిన్స్ వేసుకురండని చెప్పేదట ఈ పంతులమ్మ. మేకప్ వేసుకోండి.. గోరింటాకు పెట్టుకోండి అని సలహాలు ఇచ్చేదట. పాఠాల గురించి డౌట్ అడిగితే కొట్టేదని చెబుతున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే.. మీపై కుద్ర పూజలు చేస్తానంటూ బెదిరించేదట. దీంతో విసిగిపోయిన ఉపాధ్యాయులు, టీచర్లు ఆమెపై ఫిర్యాదు చేయడంతో ఆమెను తొలగించారు. రెండు సంవత్సరాలు తర్వాత ఆమె ఇప్పుడు తిరిగి విధుల్లో చేరుతుందని తెలిసింది.

దీంతో ఈ శృంగార పాఠాలు చెప్పే టీచరమ్మ మాకొద్దు అంటూ రోడ్డుకు ఎక్కారు. ఆమె తిరిగి ఇక్కడకు వస్తే.. తాము ఆత్మహత్య చేసుకుంటామని చెబుతున్నారు. మా పిల్లల భవిష్యత్తు కోసం ఇలాంటి పంతులమ్మ మాకొద్దు అంటూ చెబుతున్నారు. ఇలాంటి టీచర్ వద్దని కొంత మంది ఆ స్కూల్ మాన్పించేశారు కూడా. ఇప్పుడు మళ్లీ వస్తే.. తమ పరిస్థితి ఏంటని.. ఆందోళన వ్యక్తం చేస్తున్నారు విద్యార్థినులు. ఇదిలా ఉంటే.. తోటి ఉపాధ్యాయులు కూడా ఆమె రీ జాయినింగ్‌పై పెదవి విరుస్తున్నారు.

# ఇదిగో.. వెంకటరెడ్డి గ'లీజు' బాగోతం!

(మొదటిపేజీ తరువాయి..)

చేసేందుకు వెంకటరెడ్డి నిర్ణయాలు తీసుకున్నట్లు తాజాగా బయటపడింది.

ఉమ్మడి చిత్తూరు జిల్లా పుత్తూరు మండలం ఈశ్వం పురంలో పాత సర్వే నంబరు 6లో ఉన్న కొండలో కలర్ గ్రానైట్ నిల్వలున్నాయి. చిత్తూరు జిల్లాకు చెందిన వారితో పాటు, తమిళనాడుకి చెందినవారు 28 మంది అక్కడ లీజుల కోసం గతంలో దరఖాస్తు చేసుకున్నారు. ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ కూడా ఇక్కడ 43.450 హెక్టార్లను రిజర్వ్ చేయాలంటూ 2017, మే 16న ప్రభుత్వానికి దరఖాస్తు చేసింది.

గతంలో ఎవరు ముందు దరఖాస్తు చేసుకుంటే వారికే లీజు కేటాయింపు అనే పద్ధతి ఉండేది. ఇతర దరఖాస్తులను కాదని, ఏపీఎండీసీకి (APMDC) లీజులు కేటాయించేందుకు ప్రభుత్వానికి వెసులుబాటు కూడా ఉండేది. 2019లో జగన్ సర్కార్ అధికారంలోకి రావడంతో సీను మొత్తం మారి పోయింది.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గనుల శాఖ మంత్రి అయ్యాక ఈశ్వరాపురంలోని కలర్ గ్రానైట్‌పై ఆయన కన్నుపడింది. దాని కోసం ఆయన తన బంధువుల పేరిట 2019 నవంబరులో దరఖాస్తు చేయించారు. తర్వాత అక్కడ లీజుల కోసం ఏపీఎండీసీ దాఖలు చేసిన దరఖాస్తును ఉపసంహరించేలా ఒత్తిడి చేశారు.

దీంతో 2020లో ఏపీఎండీసీ సంస్థ ఇన్‌ఛార్జ్ ఎండీగా బాధ్యతలు చేపట్టిన వెంకటరెడ్డి ఆ దిశగా అడుగులు వేశారు. ఏపీలో ఎండీసీ ఎక్కడెక్కడ లీజుల కోసం దరఖాస్తు చేసిందో జాబితా తయారు చేయించారు. ఇతరులు ముందే దరఖాస్తు చేసిన లీజుల నుంచి ఏపీఎండీసీ వైదొలగాలని అంటూ హుకుం జారీ చేశారు.

ఈశ్వరాపురంలో అప్పటికే కొన్నేళ్లుగా ఇతరుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో అక్కడ ఏపీఎండీసీ లీజుల కోసం వేసిన దరఖాస్తులను ఉపసంహరించాలని ఆదేశిం చారు. దీంతో ఏపీఎండీసీ 2020 నవంబరు 4న (4-11-2024) దరఖాస్తును ఉపసంహరించుకుంది.

అనంతరం అక్కడ గతంలో దరఖాస్తు చేసుకున్న 28 మందిలో ఎవరికీ లీజులు కేటాయించకుండా తెలివితేటలు ప్రదర్శించారు. పాత దరఖాస్తుదారులు అందరినీ కాదని పెద్ది రెడ్డి బంధువులకు ఏకంగా 5 గ్రానైట్లను లీజులు కేటాయించారు.

పొన్నలూరు ప్రత్యూష యజమానిగా ఉన్న సుదర్శన్ గ్రానైట్స్‌కు 4.540 హెక్టార్లు, అమర కమోడిటీస్‌కు 6.553 హెక్టార్లు కేటాయించారు. పొన్నలూరు అమర్‌నాథ్‌రెడ్డి యజమానిగా ఉన్న ఉషశ్రీ కమోడిటీస్ అండ్ వెంచర్స్‌కు 3.729 హెక్టార్లు, తిక్కవరపు ప్రభాస్‌కుమార్‌రెడ్డి యజమానిగా ఉన్న అమరమ్ కమోడిటీస్ అండ్ వెంచర్స్‌కు 11.583 హెక్టార్లు, 1.875 హెక్టార్లు కలిపి మొత్తం 5 లీజులు మంజూరు చేశారు. వీళ్లకు కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కింద ఈ లీజులు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మొదట వీరికి లీజుల కేటాయింపునకు వీలుగా లెటర్ ఆఫ్ ఇండెంట్ ఇవ్వగానే పాత దరఖాస్తుదారుల్లో కొందరు



హైకోర్టులో కేసులు వేశారు. అయినా సరే 5 లీజులకు మైనింగ్ ప్లాన్ ఆమోదించి, పర్యావరణ అనుమతులిచ్చేసి లీజులు మంజూరు చేసేశారు. ఇదంతా వెంకటరెడ్డి కనుసన్నల్లోనే జరిగిందనే రాజకీయ నాయకులు ఆరోపిస్తున్నారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అదనపు ఏజీగా పని చేసిన పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కుమారుడు పొన్నవోలు కార్తీక్‌రెడ్డికి అడ్డగోలుగా గ్రానైట్ లీజు మంజూరు చేశారు. మదనపల్లి మండలంలోని బండకిందపల్లి వద్ద 2 హెక్టార్లలో కలర్ గ్రానైట్ లీజు మంజూరు చేయాలంటూ షాన్వాజ్ రేష్మా నవాజ్ గతంలో దరఖాస్తు చేసుకున్నారు.

ఇది పెండింగ్‌లో ఉండగానే పొన్నవోలు కార్తీక్‌రెడ్డి అదే విస్తీర్ణంలో లీజు కోసం వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అడ్డగోలుగా ఆయనకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం లీజు మంజూరు చేసింది. దీనిపై పాత దరఖాస్తుదారులు హైకోర్టును ఆశ్రయించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కార్యకర్తకు చెప్పులు తొడిగిన ఎమ్మెల్యే డాక్టర్ కొలికపూడి

(మొదటిపేజీ తరువాయి..)



కొలికపూడి రాకతో తిరువూరులో టీడీపీ జెండా రెపరెపలాడిందని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును పట్టుకొని నరేష్ భావోద్వేగానికి గురయ్యాడు. ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో ఎమ్మెల్యే కొలికపూడి గొప్ప హృదయాన్ని పార్టీ కార్యకర్తలే కాకుండా, సాధారణ నెటిజన్లు కూడా అభినందించారు.

"తన స్థాయి-హోదా కూడా మరిచి, పార్టీ కోసం పని చేస్తున్న ఒక సైనికుడి కాళ్లకు చెప్పులు తొడిగిన కొలికిపూడి మాత్రమే అసలు సిసలు పార్టీ సేనాని. ప్రతి ఒక్క ఎమ్మెల్యే ఆయనను ఆదర్శంగా తీసుకుంటేఐ పార్టీ కార్యకర్తకు ఆత్మ గౌరవంతోపాటు మళ్లీ ఊపిరి వస్తుంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు.









# నారా లోకేష్ "ప్రజా దర్బార్"కు తరలివస్తున్న ప్రజలు

- బాధితుల కన్నీళ్లు తుడుస్తూ నేనున్నానంటూ భరోసా ఇస్తున్న యువనేత
- వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇబ్బందులు ఎదుర్కొన్నామని బాధితుల ఆవేదన
- 20వరోజు ప్రజాదర్బార్ కు భారీగా తరలిరాక

**అమరావతి,మహానాడు:**

సమస్యలు పరిష్కారం కాక వైసీపీ ఐదేళ్ల పాలనలో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెళ్లదీసిన బాధితులకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" భరోసా ఇస్తోంది. ప్రజల విన్నపాల పట్ల తక్షణమే స్పందిస్తున్న యువనేత.. పలు సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నారు.

ప్రజా ప్రభుత్వంలో ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదని.. ప్రతిఒక్కరికి అండగా ఉంటామంటూ బాధితులకు భరోసా ఇస్తున్నారు. ప్రజల వినతులపై వారానికోసారి సమీక్ష నిర్వహించనున్నట్లు ఇప్పటికే మంత్రి వెల్లడించారు. దీంతో తమ సమస్యలను, కష్టాలను విన్నవించేందుకు "ప్రజాదర్బార్"కు వేలాదిగా తరలివస్తున్నారు. ఉండవల్లిలోని నివాసంలో యువ నేతను నేరుగా కలిసి తమ కష్టాలను చెప్పుకుంటున్నారు.

20వ రోజు "ప్రజాదర్బార్" కార్యక్రమానికి వేకువజాము నుంచే బారులు తీరారు. ప్రతి ఒక్కరిని నేరుగా కలిసిన మంత్రి.. వారి నుంచి విజ్ఞాపనలు స్వీకరించారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



- మంగళగిరి నియోజకవర్గం పెద్ద కొండూరుకు చెందిన పి.మాచమ్మ యువనేతను కలిసి తమ సమస్యను విన్నవించారు. గ్రామంలో తనకున్న 60 సెంట్ల భూమి ప్రభుత్వ భూమిగా నమోదైందని తెలిపారు. అడంగల్‌లో రికార్డు సవరణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమ స్యను పరిశీలించి పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.
- ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తనకు మంగళగిరి నియోజక వర్గం దుగ్గిరాల మార్కెట్ యార్డులో స్వీపర్ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని జి.వీరమ్మ కోరారు. ఆమె విజ్ఞప్తిని పరిశీలించిన యువనేత.. తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.
- మంగళగిరి నియోజకవర్గం శృంగారపురానికి చెందిన మొవ్వా చంద్రశేఖర్ రావు, పొట్లూరి గౌతమ్, కావూరి నరసింహారావు నారా లోకేష్‌ను కలిశారు. విశాఖ మధురవాడలో నేషనల్ హైవే-5, బీచ్ రోడ్డు విస్తరణలో తమ భూములు కోల్పోయామని, తగిన నష్టపరిహారం



ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిద్ధాపురానికి చెందిన ఇరుగుదిండ్ల నాగమ్మ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. గ్రామంలో దశాబ్దాలుగా తన భర్త పేరుపై ఉన్న 5.73 ఎకరాల డి-పట్టా భూమిని వైసీపీ నేతలు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. తప్పుడు దస్తావేజులతో నకిలీ పాసు పుస్తకాలు, రెవెన్యూ రికార్డులు సృష్టించారని తెలిపారు. కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. సదరు ఫిర్యాదుపై స్పందించిన మంత్రి.. పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
- కర్నూలు జిల్లా దేవనకొండ మండలం గుండ్లకొండ గ్రామానికి చెందిన వడ్డే తిరుపాలు మంత్రి లోకేష్ ను కలిశారు. 2014-19 మధ్య గ్రామంలో అంగన్ వాడీ పాఠశాల భవనం, సీసీ రోడ్డు, ప్రభుత్వ పాఠశాల మరుగు దొడ్లు నిర్మించానని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో బిల్లులు మంజూరుకాక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రజాప్రభుత్వంలో బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
- ఆర్టీసీలోని విజిలెన్స్, సెక్యూరిటీ విభాగంలో కానిస్టేబుళ్లగా పనిచేస్తున్న తమకు 11వ వేతన సవరణ ద్వారా జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని ఏపీఎస్ఆర్టీసీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత కానిస్టేబుళ్ల వేతనం తగ్గిందని యువనేత దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.
- ఏపీ సీఆర్ డీఏలో పనిచేస్తున్న డ్రైవర్లు, అటెండర్లను వీజీటీఎం ఉడా కేడర్‌లో ఉన్న రెగ్యులర్ పోస్టుల్లో నియమించాలని సిబ్బంది యువనేతను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.
- రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న తెలుగు, హిందీ భాషోపాధ్యాయుల పదోన్నతులు, సర్వీసును కాపాడాలని సిబ్బంది మంత్రి లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- విజయనగరం జిల్లా రాజాం మండలం పొగిరి గ్రామానికి చెందిన వి.హేమలత నారా లోకేష్ ను కలిశారు. తమ 17 ఏళ్ల కుమారుడు రెండు నెలలుగా అదృశ్యమయ్యాడని, ఎంత వెతకినా జాడ కనిపించలేదని కన్నీటిపర్యంతమయ్యారు. కుమారుడు అదృశ్యంపై రాజాం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. తమ ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన యువనేత పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.
- ఎలాంటి ఆధారం లేని తమ కుటుంబానికి ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని విజయవాడ గొల్లపూడికి చెందిన మండవ వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- హెచ్ఐవీ, క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్న తమకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఏలూరు జిల్లా నూజి వీడుకు చెందిన పరసా వెంకటలక్ష్మీ దంపతులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 31, జులై 2024

# హెపటైటిస్ ఎందుకు వస్తుంది?

(వాసు)

హెపటైటిస్ అనేది కాలేయంలో సంక్రమిత వ్యాధి. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంది. హెపటైటిస్‌కు ప్రధానంగా వైరస్లు కారణమవుతాయి, మరియు దీని వివిధ రకాలు ఉన్నాయి: హెపటైటిస్ A, B, C, D, మరియు E. ప్రతి రకం వ్యాప్తి మార్గాలు మరియు ప్రమాద స్థాయిలు వేరుగా ఉంటాయి.

### హెపటైటిస్ యొక్క కారణాలు


1. హెపటైటిస్ A: ఇది సాధారణంగా కలుషిత ఆహారం మరియు నీటితో వ్యాప్తి చెందుతుంది.
2. హెపటైటిస్ B: ఇది రక్తం, శరీర ద్రవాలు మరియు జనన సమయంలో తల్లి నుండి శిశువుకు వ్యాప్తి చెందుతుంది.
3. హెపటైటిస్ C: రక్తం ద్వారా, ఉదాహరణకు, సూదులు లేదా అశుభ్ర వైద్య పరికరాల ద్వారా వ్యాప్తి చెందుతుంది.
4. హెపటైటిస్ D: ఇది హెపటైటిస్ B ఉన్నవారిలో మాత్రమే సంభ విస్తుంది, మరియు వ్యాప్తి మార్గాలు Bకి సమానంగా ఉంటాయి.
5. హెపటైటిస్ E: ఇది ఎక్కువగా కలుషిత నీటిలో ఉండే వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది.

### హెపటైటిస్ ప్రమాదం

హెపటైటిస్ వల్ల కాలేయంపై తీవ్రమైన సమస్యలు ఏర్పడవచ్చు. దీని తీవ్రత వివిధ రకాల హెపటైటిస్ కంటే వేరుగా ఉంటుంది:

హెపటైటిస్ A మరియు E: సాధారణంగా స్వల్పకాలికమై, దీర్ఘ కాలిక సమస్యలను కలిగించవు.

హెపటైటిస్ B,C, మరియు D: దీర్ఘకాలికంగా ఉంటే, కాలేయ సిరోసిస్, కాలేయ విఫలం, లేదా కాలేయ క్యాన్సర్ వంటి



సమస్యలకు దారితీస్తాయి.

### హెపటైటిస్ నుండి రక్షణ

1. **టీకాలు:** హెపటైటిస్ A మరియు B టీకాలు అందుబాటులో ఉన్నాయి. హెపటైటిస్ B టీకా, హెపటైటిస్ D నుంచి కూడా రక్షిస్తుంది.
2. **వ్యక్తిగత శుభ్రత:** మంచి వ్యక్తిగత శుభ్రత, పరిశుభ్రమైన ఆహారం మరియు నీరు తీసుకోవడం ద్వారా హెపటైటిస్ A మరియు E నుండి రక్షణ పొందవచ్చు.
3. **సురక్షిత పద్ధతులు:** రక్త సంబంధమైన వస్తువులను సురక్షితంగా వినియోగించడం, సూదులు పంచుకోకపోవడం, మరియు సురక్షిత లైంగిక సంబంధాలు పాటించడం ద్వారా హెపటైటిస్ B మరియు C ప్రమాదం తగ్గుతుంది.

హెపటైటిస్‌పై అవగాహన కలిగి ఉండటం –నిర్లక్ష్యం చేయకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం.

# అమరావతి కోసం తుమ్మల మధుస్మిత రూ.4 లక్షలు విరాళం

అమరావతి,మహానాడు:

రాజధాని అమరావతి కోసం తుమ్మల మధుస్మిత అనే మహిళ రూ.4 లక్షలు విరాళంగా ఇచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి ఈ మేరకు చెక్ అంద జేశారు. అమెరికాలోని న్యూ జెర్సీలో పనిచేస్తున్న మధుస్మిత అమరావతికి తనవంతు సహకారంగా ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మధుస్మితను ముఖ్యమంత్రి అభినం దించారు. ప్రతి ఒక్కరు రాజధాని నిర్మాణంలో భాగస్వాములు కావాలని సిఎం పిలుపునిచ్చారు.



# యూనిటీ మాల్ నిర్మాణం కోసం ప్రభుత్వం తరపున టెండర్లు

- విశాఖ జిల్లా మధురవాడలో 5 ఎకరాల స్థలంలో యూనిటీ మాల్ నిర్మాణం
- జ్యుడీషియల్ ప్రివ్యూ కోసం టెండర్ డాక్యుమెంట్ల దాఖలు
- ఆసక్తి గల బిడ్డర్లు, సాధారణ ప్రజలు, స్టేక్ హోల్డర్‌లు తమ సలహాలు, రిమార్కులు, అభ్యంతరాలు 6 ఆగస్టు, 2024న సాయంత్రం 5 గంటలలోగా తెలపాలని సూచన
- రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ జి. రేఖారాణి, ఐఏఎస్



విజయవాడ,మహానాడు:


విశాఖపట్నం జిల్లా మధురవాడలో యూనిటీ మాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున టెండర్లు ఆహ్వానిస్తున్నామని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్, జి.రేఖారాణి,ఐఏఎస్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

స్కీం ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ 2023–24లో భాగంగా విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం రూరల్ మండలం మధురవాడ రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 426/2లో ఉన్న 5 ఎకరాల స్థలంలో యూనిటీ మాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున టెండర్ల ఆహ్వానానికి ప్రతిపాదన చేయడం జరిగిందని వివరించారు.

సదరు టెండర్ డాక్యుమెంట్లు జ్యుడీషియల్ ప్రివ్యూ కోసం దాఖలు చేశామన్నారు.

# వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది శూన్యం

- కమీషన్లు, ప్రజల సొత్తు లూటీపైనే దృష్టి పెట్టి వ్యవస్థలను కుప్పకూల్చారు
- సిగ్గు, శరం లేకుండా ఈ రోజుకీ మమ్మల్ని తిడుతూ గడుపుతున్నారు
- పొదలకూరులో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన సందర్భంగా సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- ఐదేళ్ల తర్వాత ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ
- ఎస్సీ బాలుర హాస్టల్ పరిశీలన..పరిస్థితులు దుర్భరంగా ఉండటంపై ఆవేదన
- మీడియాతో మాజీమంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి





నెల్లూరు,మహానాడు:

నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పుస్తకాల పంపిణీ జరగడం ఆనందదాయకం.వైసీపీ పాలనలో ఐదేళ్లు నాడు–నేడు అంటూ గడిపేశారు. చివరకు నాడు లేదు. నేడు లేదు. ఏ రంగంలో చూసినా ఘోరమైన వైఫల్యాలే కనిపిస్తున్నాయి. పొదలకూరులో ఎస్సీ హాస్టల్‌ను పరిశీలిస్తే పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. సీఎం కానీ, మంత్రులు కానీ ఏనాడైనా శాఖల వారీగా సమీక్షలు పెట్టి ఏడ్చారా...ఏ రోజైనా సచివాలయం వెళ్లారా?మంత్రులుగా వెలగబెట్టిన వారి శాఖలపై కనీస అవగాహన ఉందా?

ఎక్కడ ఎంత కమీషన్లు వస్తాయి..ప్రజల సొత్తును ఎలా లూటీ చేయాలనే ఆలోచన తప్ప ఒక్క మంచి పనైనా చేశారా? మొత్తంగా ఐదేళ్లలో వ్యవస్థలను కుప్పకూల్చారు. కొంచెం కూడా సిగ్గు, శరం లేకుండా ఇప్పుడు కూడా మమ్మల్ని తిడుతూ గడిపేస్తున్నారు.

# ఏపీలో పాల్ అమలు శభాష్

- నోబెల్ గ్రహీత మైఖేల్ క్రీమర్ ప్రశంస



అమరావతి,మహానాడు:

అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌లో పాల్ కార్యక్రమం అమలు తీరు బాగుందని యూనివర్శిటీ ఆఫ్ చికాగో ప్రొఫె సర్, పాల్ పరిశోధకులు, నోబెల్ గ్రహీత మైఖేల్ క్రీమర్ ప్రశంసించారు. మంగళవారం సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాల యానికి కార్యాలయానికి విచ్చేసి రాష్ట్రంలో పాల్ కార్యక్రమం అమలు తీరు గురించి చర్చించారు.

ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన. శశిధర్ సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధులు సంజయ్, ఐశ్వర్య, పాఠశాల విద్య ఐటీ ప్రతినిధి కిషోర్, శామో ప్రతినిధి మాధవి లత.డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాల్ అమలు, అభ్యాస ఫలితాల ప్రభావం డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ద్వారా పాల్‌పై పరిశోధన ఇన్‌పుట్‌లు SALT ప్రాజెక్ట్ కింద 700 పాఠ శాలల్లో పాల్ విస్తరణ పాల్ రెమెడియేషన్‌ను క్షేత్ర స్థాయిలో పొడిగించడం వివిధ రాష్ట్రాల్లో అవలంబించిన ఉత్తమ పద్ధతులు మూల్యాంకనం కోసం పాల్ పాఠశాలలకు క్షేత్ర సందర్శనలు వంటి అంశాలపై చర్చించారు.

## సీబీఐకి అప్పగించమని జీవో ఇచ్చారుగానీ..

# ముందుకు తీసుకు వెళ్లలేదు

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలసి వినతి పత్రం అందించిన సుగాలీ ప్రీతి తల్లి పార్వతి

మంగళగిరి,మహానాడు:

'మా అమ్మాయి సుగాలీ ప్రీతిపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన కేసును సీబీఐకి అప్పగిస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చింది. అయితే సీబీఐ వరకూ కేసు వెళ్లలేదు' అని సుగాలీ ప్రీతి పార్వతి కన్నీటి పర్యంతమవుతూ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి వినతి పత్రం అందించారు.





మంగళవారం సాయంత్రం మంగళగిరిలో పవన్ కళ్యాణ్‌ని తన కుటుంబంతో కలసి వినతి పత్రం ఇచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరే ఆడ బిడ్డకు జరగకుండా చూడాలని కోరారు. సీబీఐ దర్యాప్తు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా స్పందన రాలేదన్నారు.

ఈ కేసు విషయంలో తమకు న్యాయం చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్‌కళ్యాణ్ స్పందిస్తూ సుగాలీ ప్రీతి కేసు విషయంలో ఆమె తల్లి పార్వతి పోరాడుతూనే ఉన్నారనీ, ఈ విషయంపై పోలీసు అధికారులతో మాట్లాడతానని తెలిపారు.

# సమాధి రాళ్లపై వేసుకున్నట్లుగా సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు వేయించాడు

- రైతు తన పొలంలో దిష్టిబొమ్మ పెట్టడానికి ఒప్పుకుంటాడు
- కానీ పొలం హక్కు పుస్తకాల మీద దిష్టిబొమ్మ పెడితే ఊరుకోడని వ్యాఖ్య
- రూ.650 కోట్లతో సర్వే రాళ్లపై బొమ్మలు వేసి పబ్లిసిటీ స్టంట్లు చేశారని విమర్శ
- మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి,మహానాడు:

సమాధి రాళ్లపై ఫొటోలు వేసుకున్నట్లుగా సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు వేయించారని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. రైతుల పొలాల్లో సర్వే రాళ్లపై జగన్ తన ఫొటోలు వేయించుకోవడం విడ్డూరమన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి ట్వీట్ చేశారు.

'రైతు తన పొలంలో దిష్టిబొమ్మ పెట్టడానికి ఒప్పు కుంటాడు కానీ పొలం హక్కు పుస్తకాల మీద దిష్టిబొమ్మ పెడితే ఊరుకోడు.. సమాధి రాళ్ల మీద ఫోటో వేసుకున్నట్లు రైతులందరి పొలాల్లో సర్వే రాళ్లపై నీ (జగన్) ఫోటోలు వేయించావు. ప్రజల సొమ్ము రూ.650 కోట్లతో సర్వే రాళ్లపై బొమ్మలు వేసి పబ్లిసిటీ స్టంట్లు చేసినందుకే నిన్ను ఇంటికి పంపించారు.' అంటూ జగన్‌ను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు.

'ఫొటోల పిచ్చి ఖరీదు రూ.700 కోట్లు' అని రాష్ట్ర ప్రభుత్వం నిగ్గు తేల్చిందని ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని పోస్ట్ చేశారు. గ్రానైట్ రాళ్లపై జగన్ ఫొటోల కోసం వైసీపీ ప్రభుత్వం చేసిన ఖర్చు ఇది అంటూ ఆ కథనం పేర్కొంది. నాటి వైసీపీ ప్రభుత్వం చేష్టలకు అధికారులు దాసోహం అన్నారని విమర్శించింది. అధికారులు ఏమాత్రం అడ్డు చెప్ప కుండా నిధులు ఖర్చు చేశారని ఆరోపించింది. దీనిని అచ్చెన్నాయుడు పోస్ట్ చేస్తూ విమర్శలు గుప్పించారు.






# బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్

- హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట బీజేపీ ఓబీసీ మోర్చా నిరసన

హైదరాబాద్,మహానాడు:

ఇటీవల ప్రకటించిన బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఇవాళ హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ మండిపడ్డారు. అబద్ధాల పునాదుల మీద గెలిచిన కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయకుండా తప్పించుకోవాలని చూస్తోందని ఫైరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల వేళ స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న బీసీ రిజర్వేషన్లు 23% నుంచి 42%కు పెంచుతామని వాగ్దానం చేసి, ఇంతవరకు పెంచలేదన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే సబ్ ప్లాన్ కింద ప్రతి ఏటా రూ.20వేల కోట్ల అంటూ హామీ ఇచ్చి, బడ్జెట్ లో అన్యాయం చేశారన్నారు. బీసీ యువత చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు, ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు పూచీకత్తు లేని, వడ్డీలేని రుణాలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు బిజెపి పోరాటం ఉధృతం చేస్తుందని శాంతికుమార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# 'లవ్ జిహాద్' బిల్లుకు యోగి సర్కార్ ఆమోదం

ఉత్తరప్రదేశ్, మహానాడు :

కఠిన 'లవ్ జిహాద్' బిల్లుకు యోగి సర్కార్ ఆమోదం తెలిపింది. సవరణ బిల్లు–2024కు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ మంగళవారం నాడు ఆమోదం తెలిపింది. సోమవారంనాడు ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టగా ఈరోజు సభ ఆమోదించింది.

సవరించిన బిల్లు ప్రకారం మోసపూరిత వివాహాలు, ఇతర మార్గాల ద్వారా మత మార్పిడికి పాల్పడే వారికి శిక్ష శిక్ష మరింత పెరగనుంది. ఇలాంటి వారికి గరిష్టంగా యావజ్జీవ జైలుశిక్ష పడుతుంది.

6
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 31, జులై 2024

# కృష్ణా డెల్టాలోని చివరి ఎకరాకు కూడా నీరందిస్తాం

- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కృష్ణా డెల్టాకు నీటి సమస్య
- సాగునీటి రంగాన్ని చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధం
- కృష్ణా జిల్లా సాగునీటి పారుదల సలహా మండలి సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం,మహానాడు:

కృష్ణా డెల్టాలోని చివరి ఎకరా ఆయకట్టుకు కూడా సాగునీరిందించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సాగునీటి పారుదల సలహా మండలి సమావేశంలో ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, కామినేని శ్రీనివాస్, వర్ల కుమార్ రాజాతో కలిసి పాల్గొన్నారు.

జిల్లాలోని రైతాంగానికి ఇబ్బందులు లేకుండా చూసుకునే బాధ్యత నేను తీసుకుంటాను. పట్టిసీమ పంపుల్ని గత ఐదేళ్ల పాటు గాలికి దిలేశారు. గేట్లకు గ్రీజు కూడా పూసే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయో చూశాం. పులిచింతల లాంటి పథకాన్ని అవస్థల్లో పడేశారు. మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కృషి చూసి వర్షాలు కూడా సమృద్ధిగా కురిశాయి. శ్రీశైలం నుండి నీరు విడుదల య్యాయి. నాగార్జున సాగర్ నిండింది, ఇవన్నీ రైతాంగానికి ఎంతో సంతోషాన్నిచ్చే విషయాలు. త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో కూడా కృష్ణా డెల్టా సమస్యల్ని లేవనెత్తుతానని పేర్కొన్నారు.

గత ఐదేళ్లుగా ప్రభుత్వం చేసిన పాపాల కారణంగా జిల్లాలో తాగునీటి కోసం కూడా అవస్థలు పడాల్సి వచ్చింది. వ్యవసాయం దుర్భరంగా తయారైంది. కాల్వల్లో మట్టి, పూడిక తొలగించక పోవడం, డీ సిల్టింగ్ చేయకపోవడంతో ఇబ్బందులు నెల కొన్నాయి. దాదాపు 40 టీఎంసీల నీరు నిల్వ ఉండే పులిచింతలలో కేవలం 0.8 టీఎంసీలున్నాయి.

సాగర్, శ్రీశైలంలో నీరు నిల్వ లేకుండా పడేశారు. కృష్ణా డెల్టాలోని చివరి ఎకరాకు కూడా నీరందించే బాధ్యత తీసు కుంటానని హామీ ఇచ్చారు. నీటి నిర్వహణ సరిగా లేకపోవడం తోనే అవస్థలు ఎదురవుతున్నాయి. నీటి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పనులకు కూడా జగన్ రెడ్డి బిల్లులివ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు.

ఈ సందర్భంగా పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు.

1. ప్రస్తుతం నాగార్జునసాగర్ నుండి పులిచింతల ప్రాజెక్టుకు 10



టీఎంసీల నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరాం.
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన 2014 చట్టం ప్రకారం విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కార్యాలయాన్ని విజయవాడకు మార్చాలని ఏకగ్రీవముగా తీర్మానం చేశారు.
3. కృష్ణ డెల్టాలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో లస్కర్లను నియమించేందుకు సమావేశంలో తీర్మానం చేశారు.
4. గన్నవరం నియోజవర్గంలో పోలవరం కుడి కాలవను 37.2 కిలోమీటర్లు, ఏలూరు కాల్వకు అనుసంధానాన్ని గన్నవరం ఎమ్మెల్యే ప్రతిపాదించిన మేరకు రూ.32.10 కోట్లను వెంటనే మంజూరుకు ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తీర్మానించారు.
5. కృష్ణ డెల్టాలో చివరి ఎకరాకు కూడా సాగునీరు అందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యం. పంటలు దెబ్బతినకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆమేరకు అండగా నిలుస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

# గంజాయి నివారణకై మంత్రివర్గ ఉపసంఘం

- ఎస్పీలతో హెూంమంత్రి అనిత సమీక్ష

విశాఖపట్నం , మహానాడు :

రాష్ట్రంలో పోలీసుల సంక్షేమం, గంజాయి నివారణ, ఇతర అంశాలపై హెూంమంత్రి అనిత జిల్లా ఎస్పీలతో విశాఖలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంజాయి నివారణపై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినట్టు వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగుపై సీసీ కెమెరాలతో నిఘా వేస్తామని చెప్పారు. గంజాయిని కట్టడి చేసేందుకు అన్ని జిల్లాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని అనిత పేర్కొన్నారు. డ్రగ్స్ సేవించినట్టు నిర్ధారించే పరికరాలు అందుబాటులో లేవని, గత ఐదేళ్లలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు. పోలీసు అంటే భయం కాదు... భద్రత అనే భరోసా రావాలని అన్నారు. పోలీసులకు వీక్లీ ఆఫ్ విషయం పరిశీలిస్తామని హెూం



మంత్రి అనిత చెప్పారు. పోలీసుల సరెండర్ లీవ్ లకు నిధులు ఇస్తామని స్పష్టం చేశారు.

# ప్రజల ఆస్తులకు కూటమి ప్రభుత్వం భరోసా

- రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు హర్షణీయం
- వచ్చే ఏడాది నుంచి యూనిట్ కి 4 లక్షలు
- తాగునీటి సమస్య లేకుండా చూస్తా..
- దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మహానాడు :

రాష్ట్రంలో ప్రజల ఆస్తులకు భద్రత ఉండాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన తోనే సాధ్యమని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆమె మంగళ వారం ఓ ప్రకటనలో ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై స్పందించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ...

తాజాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన రాజముద్రతో కూడిన రైతు పట్టాదారు పుస్తకాలపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలపై తన బొమ్మ వేసుకుని జగన్ మోహన్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. గత పాలకుల తప్పుల్ని కూటమి ప్రభుత్వం సరిదిద్దుతున్నామన్నారు. తాతతండ్రుల నుంచి వచ్చిన ఆస్తులపై ఎవరి బొమ్మ ఉండకూడదనేది ప్రజాభిప్రాయం.

## రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా చంద్రబాబు నాయుడు రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. నాటి అహంకార, పెత్తందారీ పోకడలు ప్రజాప్రభుత్వంలో ఉండవన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడి వారి ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని గొట్టిపాటి లక్ష్మి వివరించారు.

## పేదలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలం

అర్హులైన నిరుపేదలందరికీ 2029 కల్లా శాశ్వత గృహ వసతిని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు ఆమె వివరించారు. రానున్న వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాలు పూర్తిచేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించడం శుభపరిణామమన్నారు. ఇకపై కొత్త లబ్దిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లేఅవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించారన్నారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారుల విషయంలో పక్షపాత పూరితంగా వ్యవ హరించి పూర్తి అయిన ఇళ్లకు కూడా చెల్లింపులు చేయలేదన్నారు. ఇటువంటి బాధిత లబ్ధిదారులకు వెంటనే చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారని గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

## వచ్చే ఏడాది నుంచి యూనిట్ కి 4 లక్షలు

గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి, మౌలిక సదుపాయాలు కల్పించలేదని, అటువంటి లేఅవుట్లలో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. 2014-19 మరియు 2019-24 మధ్య పోల్చితే గృహనిర్మాణ పథకంలో గత ప్రభుత్వ హయాంలో 9 నుంచి 10 వేల కోట్ల వరకు పేదలకు అన్యాయం జరిగిందని, పేదల ప్రభుత్వం అని చెప్పుకున్న వైసీపీ ప్రభుత్వం ఆర్థిక లాభాన్ని పేదవారికి అందకుండా చేసిందన్నారు. నా ఎస్సీ, ఎస్టీ, బీసీలని చెప్పుకునే గత ముఖ్యమంత్రి వారికి కూడా ఎలాంటి అదనపు లబ్ధి లేకుండా చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో రూ.4.00 లక్షల యూనిట్ కాస్టుతో ఇళ్లను వచ్చే ఏడాది మార్చి నుంచి అమల వుతుందని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారిని గుర్తించి లబ్ధి చేకూర్చేందుకు త్వరలో సర్వే కూడా చేపట్టనున్నట్లు గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

## తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తా..

ఆనాడు ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట నిలుపుకున్నారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు. ఈ పథకాలను దర్శి ప్రాంత ప్రజానీకానికి దరి చేరేందుకు నా వంతు నిరంతరం పాటుపడతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా శ్రీశైలం సాగర్ డ్యాములు నీటితో కళకళలాడుతున్నాయి. దర్శి ప్రాంతంలో సాగర్ కాలువలకు నీరు అందించి రైతాంగాన్ని ఆదుకుంటామని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ తెలిపారు. అదే విధంగా తాగునీటి కష్టాలు లేకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, గ్రామాల్లో చెరువులు నింపేందుకు సంబంధిత అధికారులతో చర్చిస్తున్నట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చెప్పారు.

# కొమురంభీమ్ జిల్లాను మహారాష్ట్రలో కలిపేయండి

- శాసనసభలో డా.పాల్వాయి హరీష్ బాబు

హైదరాబాద్, మహానాడు :

నిధులు కేటాయించని పక్షంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాను మహారాష్ట్రలో కలిపేయండి అని శాసనసభలో డా.పాల్వాయి హరీష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన సభలో సాగునీటి రంగం, సివిల్ సప్లైస్‌పై జరిగిన పద్దుల చర్చ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు నిధులు కేటాయించని పక్షంలో పక్కనే ఉన్న మహారాష్ట్రలో కలిపేయమని డిమాండ్ చేశారు. తమ ఆవేదనను సభ ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నామని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం శాసనసభ కమిటీ వేయాలని, వెనకబాటుతనంపై అధ్యయన, పరిష్కార మార్గాలు సూచించాలని కోరారు.

అలాగే తుమ్మిడి హెట్టి వద్ద డా.బి.ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించాలని, జగన్నాథ్ పూర్



ప్రాజెక్టు పూర్తి చేయాలని, పీపీ రావు ప్రాజెక్టు పూడిక తీసి 11 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాలని కోరారు.

గత ప్రభుత్వం కేవలం దక్షిణ తెలంగాణకు నీళ్లు తరలించి ఉత్తర తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని, వాటిని సవరించాలని కోరారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పలు రోడ్ల నిర్మాణం కోసం రూ.12 కోట్ల నిధులు అటవీ శాఖకు చెల్లించాలని కోరారు.

# ఆగస్టు 16న మాదిగల కృతజ్ఞతా యాత్ర

కర్నూలు, మహానాడు :

ఎస్సీ వర్గీకరణకు అండగా ఉండటమే కాకుండా గతంలో ఎన్నడూ లేనివిధంగా మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత



కల్పించిన విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు అని ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు అన్నారు.

సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఆగస్టు 16న హిందూపురం నుంచి ఇచ్చాపురం వరకు మాదిగల కృతజ్ఞతా యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాదిగల కృతజ్ఞతా యాత్ర పోస్టర్‌ను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేంపార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, కర్నూలు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధరూర్ జేమ్స్ ఆధ్వర్యంలో పోస్టర్ ను విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ డిప్యూటీ సి.ఎం.కె.ఇ.కృష్ణమూర్తి, కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో కిడ్నాప్ కలకలం


- సినీఫక్కీలో కిడ్నాపర్లను పట్టుకున్న పోలీసులు

కర్నూలు, మహానాడు:

కర్నూలు జిల్లాలో ఓ నగల వ్యాపారి కిడ్నాప్ తీవ్ర కలకలం రేపింది. అయితే సినీఫక్కీలో కిడ్నాపర్లను పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే..

కర్నూలు జిల్లా గూడూరుకు చెందిన బంగారు నగల వ్యాపారి వెంకటేష్‌ను దుండగులు కిడ్నాప్ చేశారు. ఎమ్మిగనూరు రహదారిలో ఉన్న దుకాణాలు అద్దెకు కావాలంటూ కారులో యజమాని వెంకటేష్ ను తీసుకెళ్లారు. అయితే, వెంకటేష్ అక్కడ దుకాణం చూయిస్తుండగా దాడి చేసి కారులో తీసుకెళ్లారు.

ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సినీఫక్కీలో కిడ్నాపర్లను వెంటాడి పట్టుకున్నారు. అనుమానాస్పదంగా వెళు న్న కారును పోలీసులు వెంబడించారు. పోలీసులను చూసి వాహనం స్పీడ్‌ను మరింత పెంచారు కిడ్నాపర్లు. దీంతో ఆ కారును పోలీసులు తమ వాహనంలో వెంబడించారు. చనుగొండ్ల ఎల్ఎల్సీ కాలువపై కిడ్నాపర్ల వాహనాన్ని పోలీసుల వాహనం ఢీకొట్టింది.




ఈ ఘటనలో టైర్ బరస్ట్ కావడంతో వాహనం నుంచి దూకి ఇద్దరు కిడ్నాపర్లు తప్పించుకున్నారు. కారులో ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వ్యాపారి వెంకటేష్‌ను కిడ్నాపర్ల చెరనుంచి విడిపించారు. కిడ్నాప్ కు ఉపయోగించిన వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. ఒకరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లుగా సమాచారం.

# ఇంటింటికి క్యాన్సర్ స్క్రీనింగ్

- క్యాన్సర్ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- నాగాయలంకలో ఉచిత క్యాన్సర్, గుండె మెగా వైద్య శిబిరం
- ఏపీలో ఏర్పాటు కానున్న బసవతారకం క్యాన్సర్ సెంటర్

అవనిగడ్డ, మహానాడు:

క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు తొలి దశలోనే పరీక్షలు చేయించి వారిని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం నాగాయలంకలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సుదర్శి మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత గుండె, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షల మెగా వైద్యశిబిరం నిర్వహించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

## ఏపీలో బసవ తారకం క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు యోచన

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు సతీమణి నందమూరి బసవతారకం క్యాన్సర్ వ్యాధికి గురైన సమయంలో అమెరికాలో క్యాన్సర్ చికిత్స పొందారని, ఆమెకు ప్రముఖ క్యాన్సర్ వైద్యులు, తెలుగు ఆణిముత్యం డాక్టర్ నోరి దత్తాత్రేయ చికిత్స అందించారని తెలిపారు. తన పరిస్థితి పేదలకు వస్తే ఎలా అని బాధపడిన నందమూరి బసవతారకం సూచనల మేరకు నందమూరి తారక రామారావు హైదరాబాదులో ఉచిత క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేశారు.

నేడు ఆ ఆసుపత్రి నందమూరి బాలకృష్ణ కృషితో ప్రపంచ స్థాయిలో అత్యున్నత ఆసుపత్రిగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నవ్యాంధ్ర ఏర్పాటు అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు చేయాలని నందమూరి బసవతారకం ట్రస్ట్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు క్యాన్సర్ వ్యాధి వస్తే వారికి వైద్య సేవలు ఉచితంగా అందాలనే మహెూన్నత ఆలోచన చేసిన నందమూరి తారక రామారావు బాటలో ఆయన కుమారుడు నందమూరి బాలకృష్ణ పయనిస్తూ నిత్యం వేలాది మందికి ఉచిత క్యాన్సర్ వైద్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

## ఇంటింటికి క్యాన్సర్ స్క్రీనింగ్

క్యాన్సర్ వ్యాధి బారినపడే పేదలు ధనవంతులతో సమానంగా సత్వర వైద్య సేవలు ఉచితంగా పొందాలనే సమున్నత ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించి చికిత్స అందించేందుకు ఆగస్టు 15 నుంచి ఇంటింటికి క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం దాదాపు



రూ.680 కోట్ల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సుదర్శి మానవతా సేవా సంస్థ నిర్వాహకులు తలశిల రఘుశేఖర్, కనిగంటి నారాయణ సేవలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రశంసించారు.

గత ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉచిత క్యాన్సర్ వైద్యశాల ఏర్పాటు ఆవశ్యకతను ప్రముఖ క్యాన్సర్ వైద్యులు నోరి దత్తాత్రేయ నాటి వైసీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ గత ప్రభుత్వం ఆచరణలో పెట్టలేదన్నారు. నూతన ప్రభుత్వం పేదలకు క్యాన్సర్ వైద్యాన్ని అందుబాటులో తీసుకొచ్చేందుకు విస్తృత కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తెలిపారు.

సుదర్శి మానవతా సేవా సంస్థ నిర్వాహకులు తలశిల రఘు శేఖర్, కనిగంటి నారాయణ పర్యవేక్షణలో జరి గిన ఈ శిబిరంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్ధి రావు, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, ఉప సర్పంచ్ తలశిల నాని, తహసీల్దార్ ఎం.హరనాథ్, టీడీపీ, జనసేన నాయకులు గుడివాక శేషుబాబు, వర్రె రాంబాబు, బండ్రెడ్డి హరి పాల్గొన్నారు.



యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ డే సందర్భంగా మంత్రి సీతక్కతో కలిసి యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ కార్యదర్శి వాకాటి కరుణ, కమిషనర్ కాంతి వెస్లీ, ప్రజ్వల ఫౌండేషన్ నిర్వహకురాలు సునీతా కృష్ణన్


జనం గుండె చప్పుడు

# మహానాడు

7

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 31, జులై 2024


## పవన్‌కల్యాణ్‌కు హైకోర్టులో ఊరట

- వాలంటీర్ల కేసుపై స్టే విధించిన హైకోర్టు

**అమరావతి,మహానాడు:**




వాలంటీర్లపై వ్యాఖ్యల కేసులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసు క్వాష్ చేయాలని పవన్ దాఖలుచేసిన పిటిషన్ పై హైకోర్టు విచారణ జరిపింది. కేసు విచారణపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు మాత్రమే కాకుండా ఇలాంటి మరికొన్ని కేసులను ప్రభుత్వం రివిజన్ చేస్తోందని అడ్వకేట్ జనరల్ హైకోర్టుకు తెలిపారు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు కేసు విచారణపై స్టే విధించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## క్యూఆర్ కోడ్‌తో రైల్వే టిక్కెట్లు

- రైల్వే గుడ్‌న్యూస్

**ఢిల్లీ,మహానాడు:**




డిజిటల్ ఇండియాలో భాగంగా ప్రయాణికులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. సాధారణ టిక్కెట్ల చెల్లింపు కోసం క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించవచ్చు అని తెలిపింది. దీంతో పాటు టికెట్ కౌంటర్‌లో ఉద్యోగి నగదు లెక్కించేందుకు పట్టే సమయం కూడా ఆదా అవుతుంది. డిజిటల్ చెల్లింపుల ద్వారా ప్రజలు తక్కువ సమయంలో టిక్కెట్లను పొందుతారు. ఇప్పటికే దేశంలోని అనేక రైల్వే స్టేషన్లలో ఈ సేవ ప్రారంభమైంది.



ఉండి నియోజకవర్గంలోని ఎండగండి గ్రామంలో ప్రైమరీహెల్త్ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు



వరద ముంపు బాధితులకు రెండు గ్రామాల్లో రేషన్ మరియు 3 వేల రూపాయల సాయం ప్రభుత్వం తరపున అందిస్తున్న ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన సినీ నటుడు అర్జున్.

# ఆరేళ్లలో ఒక్క రూపాయి జీతం పెంచలేదు

- ఏండియూ ఆపరేటర్ కంటే తక్కువ వేతనాలు
- కూటమి ప్రభుత్వమైనా మా కష్టాలు తీర్చాలి
- గ్రామ రెవెన్యూ సహాయకులు బొప్పరాజు, గరికపాటి బ్రహ్మయ్య

**అమరావతి, మహానాడు :**

దశాబ్దాలుగా గ్రామ స్థాయిలో పని చేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు గత ప్రభుత్వ హయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, గత ఆరు సంవ్సరాలుగా జీతం ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు బొప్పరాజు, గరికిపాటి బ్రహ్మయ్య, ఆర్.వి.రాజేష్, డి.శ్రీనివాస్ లు అన్నారు.

గత ప్రభుత్వంలో సమస్యలన్నీ అపరిష్కృ తంగా ఉండిపోయాయని, వాటిని పరిష్కరించాలని కోరుతూ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనేక సంవత్సరాలుగా గ్రామ రెవెన్యూ సహాయకులు నెలకు కేవలం రూ.1700/-లుగా గౌరవ వేతనం పొందు తుండగా, 2011లో రూ. 3000/- లకు పెంచారు. 2014లో 6500/-కు పెంచారు. మరో నాలుగేళ్లకు 2018లో గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రూ .10,500/- లకు పెంచారు. కానీ, గత ఆరు 6 సం.రాలుగా ఒక్క రూపాయి కూడా జీతాలు పెంచ కుండా గత ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సహాయకులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.

### ఏండియూ ఆపరేటర్ కంటే తక్కువ వేతనాలు

రెవెన్యూ శాఖలో కేవలం నెలకు 15 రోజులపాటు



రేషన్ షాప్ లకు బియ్యం పంపిణీ చేస్తున్న వాహన ఆపరేటర్లకు (MDU) చెల్లించే జీతం (21,000/-) కన్నా, అతి తక్కువ వేతనాన్ని 24 గంటలూ పనిచేసే గ్రామ రెవెన్యూ సహాయకులకు కేవలం రూ.. 11,100 రూపాయలు జీతం ఇస్తున్నారు.

### వెనక్కి తీసుకున్న కరువు భత్యం తిరిగి చెల్లించాలి

గత ప్రభుత్వ హయంలో అనేకసార్లు ఈ విషయాన్ని అనేక సందర్భాల్లో చెప్పినప్పటికీ గ్రామ రెవెన్యూ సహాయకులకు ఎలాంటి సహాయం చేయక పోగా.... 2018 నుండి 2021 వరకు చెల్లించిన కరువు భత్యాన్ని వారి జీతాల నుంచి షుమారు 13.44 కోట్లు రికవరీ చేయడం దారుణ పరిణామమన్నారు.

కరువు భత్యంను రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఏ.పి.జే.ఏ.సి.పక్షాన చేసిన 92 రోజుల ఉద్యమం చేయడంతో 2024 ఫిబ్రవరిలో గత ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సహాయకులు కరువు భాత్యాన్ని పునరుద్దరిస్తూ రూ.500/- మంజూరు చేస్తూ వేతనంతో పాటు చెల్లిస్తున్నారు. 2018 నుండి 2021 వరకూ చెల్లించిన కరువు భత్యాన్నీ రికవరీ చేయడంతో, చాలీచాలని జీతంతో బ్రతుకున్న చిరుద్యోగులైన గ్రామ రెవెన్యూ సహాయ కులకు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరుతూ రెవెన్యూ శాఖా మంత్రికి వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

### కూటమి ప్రభుత్వమైనా మా కష్టాలు తీర్చాలి

రాష్ట్రంలోని వేలాది మంది గ్రామ రెవెన్యూ సహాయకులు గత ఆరు సంవ్సరాలుగా తీవ్రంగా నష్టపోయారని, వారందరూ నూతన ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో ఉన్నారని, ప్రభుత్వం వీరి సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. రెవెన్యూ శాఖ మంత్రి సాను కూలంగా స్పందిస్తూ, అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# తెలంగాణలో వచ్చే రెండు రోజులు వర్షాలే!

- ఏపీలో ఈదురుగాలులు

**హైదరాబాద్, మహానాడు :**

ఋతుపవన ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల, ఎల్లుండి అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. బుధ, గురువారాల్లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ బలమైన ఉపరితల గాలులు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే అవకాశం ఉందన్నారు.

హైదరాబాద్‌లోఆకాశం మేఘావృతమై ఉంటుంది. నగరంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. గాలులు 20 నుంచి 30 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 31 డిగ్రీలు, 24 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు పశ్చిమ, పశ్చిమ - నైరుతి దిశలో వీచే అవకాశం ఉంది. గాలి వేగం గంటకు 08 - 12 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది.

### ఏపీలో వాతావరణం ఇలా..

"షీర్ జోన్ లేదా గాలుల కోత భారతీయ ప్రాంతంపై సగటు సముద్ర మట్టానికి 3.1 నుంచి 7.6



కిలో మీటర్ల ఎత్తు వద్ద సుమారుగా 20 డిగ్రీల ఉత్తర అక్షాంశం వెంబడి వ్యాపించి ఎత్తుకు వెళ్లే కొలది దక్షిణం వైపునకు వంగి ఉంది" అని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన గాలులు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఈదురు గాలులు కొన్ని చోట్ల 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడా వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

రాయలసీమలోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. బలమైన ఈదురుగాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

# సైబర్ నేరగాళ్లకు వృద్ధులే టార్గెట్

- పరువు పోతుందని రూ.7 లక్షలు పంపారు
- లక్షల్లో వదిలించుకున్న మరో వృద్ధుడు

**(శివ శంకర్ చలువాది)**


సోషల్ మీడియాలో యువతుల తియ్యని మాటలు విని, నిజమేననుకొని నమ్మి కాల్ చేసి మోసిపోయిన వారు ఎందరో. న్యూడ్ కాల్స్ పేరుతో నిలువు దోపిడీ ఉదంతాలు ఎన్నో. విద్యార్థులు, యువకులు, ఉద్యోగులే వీరి లక్ష్యం. కానీ తాజాగా రూటు మార్చిన అమ్మాయిలు వృద్ధులకు ఎర వేస్తున్నారు. వీరి వలకు చిక్కిన వృద్ధులు విలవిలలాడుతున్నారు. ఇటీవల కృష్ణా జిల్లా పెనమలూరు ప్రాంతానికి చెందిన పలువురు వృద్ధులు వీరి బారిన పడిన ఉదంతాలే ఇందుకు ఉదాహరణ.

ఆయన కానూరుకు చెందిన ఓ విశ్రాంత ప్రభుత్వ అధికారి (67). రెండు నెలల కిందట ఓ ఫోన్‌కాల్ వచ్చింది. లిఫ్ట్ చేయగానే స్క్రీన్‌పై ఓ అందమైన భామ ప్రత్యక్షమై తనను పరిచయం చేసుకుంది. తన భర్త దుబాయ్‌లో ఉంటారని, మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చి మూడ్రోజుల్లోనే వెళ్లిపోతారంటూ పేర్కొంటూ మాటలు కలుపుతూ తన ఒంటిపై వస్త్రాలను ఒక్కొక్కటిగా విప్పి పక్కన పడేసింది.

అనంతరం రేపు మాట్లాడాతానంటూ ఫోన్ కట్ చేసిన పావుగంటకు వాట్సప్‌లో ఓ వీడియో వచ్చింది. అది కూడా ఆమె ఫోన్ నంబరు నుంచి రావడంతో అధికారి దానిని తెరిచారు. అది ఆమెతో జరిపిన నగ్న వీడియోకాల్ కావడంతో బెంబేలెత్తిపోయాడు.

ఈలోగా మరో ఫోన్ వచ్చింది. ఈసారి తాను ముంబయికి చెందిన ఏసీపీనంటూ పోలీస్ డ్రస్‌లో ఉన్న ఓ అధికారి వీడియో కాల్‌లో ప్రత్యక్షమయ్యాడు. మహిళలకు ఫోన్లు చేసి నగ్నంగా వీడియో కాల్స్ మాట్లాడమని బెదిరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, మీపై కేసు కట్టి అరెస్టు చేయడానికి వస్తున్నానంటూ చెప్పడంతో విశ్రాంత అధికారి భయపడి పోయి తన పరువుపోతుందని బతిమిలాడాడు.

అరెస్టు కాకుండా ఉండాలంటే రూ.7 లక్షలు తాము చెప్పిన ఖాతాకు పంపాలనడంతో ఆ మొత్తాన్ని పంపారు. నాలుగు రోజుల తరువాత తనకు వచ్చిన



ఫోన్‌కాల్స్‌పై అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లగా అక్కడ తనలాగే మోసపోయిన మరో ముగ్గురు వృద్ధులు తారసపడడంతో అవాక్కయ్యారు.

పెనమలూరు మండలం యనమలకుదురుకు చెందిన ఓ వడ్డీ వ్యాపారి(70) పిల్లలు విదేశాల్లో స్థిర పడగా భార్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. ఓ రోజు రాత్రి ఇతడికి ఓ వీడియోకాల్ వచ్చింది. అందులో అందమైన మహిళ తెరపై ప్రత్యక్షమై తనది మహారాష్ట్ర అని, తన భర్తతో తనకు పిల్లలు లేరని మీ పేరు జాతకం ఉన్న వ్యక్తులతో పిల్లలు కలిగితే వారు మహర్జాతకులు అవుతారనని జ్యోతిష్కుడు తెలిపారంటూ మనసులో మాట బయటపెట్టింది.

ఇదే విధంగా నాలుగు రోజులు సాగిన వీరి వీడియోకాల్ సంభాషణలకు ఐదో రోజు బ్రేకు పడింది. అనంతరం ఈయనకు వాట్సప్‌లో వచ్చిన ఓ వీడియో కాల్‌లో ఆమెతో మాట్లాడిన దృశ్యాలు ఉండడంతో అతడు కంగుతిన్నాడు.

తనకు వెంటనే రూ.10 లక్షలు పంపకపోతే తాను పోలీస్ కేసు పెడతానంటూ ఆమె బెదిరించడంతో పరువుపోతుందనే భయంతో అతడు ఆ మొత్తాన్ని ఆమెకు రెండు విడతల్లో పంపాడు. చివరకు ఓ పోలీస్ అధికారికి తన మొర వినిపించి ఆమె ఉచ్చులోంచి బయటపడ్డాడు.

పోరంకికి చెందిన వృద్ధుడైన ఓ వ్యాపారి ఇటీవల ఓ యువతితో వీడియోకాల్‌లో సంభాషించి రూ.లక్షల్లో చెల్లించుకున్నాడు. తనను కాపాడలంటూ స్నేహితులతో మొరపెట్టుకొని వారి సలహా మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసి హనీట్రాప్ ఉచ్చులోంచి బయటపడ్డాడు.

ఇటీవల కాలంలో ఈ తరహా కేసులు మా దృష్టికి వస్తున్నాయని పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలపారు.

అనేక మంది బాధితులు ఈ ఉచ్చులో పడి రూ.లక్షలు పోగొట్టుకొంటున్నారని, పాకిస్థాన్ వంటి కొన్ని దేశాల నుంచి వచ్చే అనుమానిత వీడియో కాల్స్‌ను లిఫ్ట్ చేయకూడదని సూచించారు.

లిఫ్ట్ చేసినా వారితో ఎక్కువ సేపు మాట్లాడకూడదని, మన దేశంలోనూ ఈ తరహా ఫోన్లు చేసే వారున్నారని, అప్రమత్తంగా ఉంటూ సకాలంలో పోలీసులకు సమాచారం అందిస్తే హనీట్రాప్ ఉచ్చులో చిక్కుకోకుండా ఉండవచ్చని అన్నారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 31, జూలై 2024

# మారు వేషంలో ఏసీబీ అధికారులు

**అనంతపురం, మహానాడు :**

అనంతపురం మార్కెట్ యార్డులో ఏసీబీ సోదాలు జరిగాయి. యార్డులో అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో ఎవరూ గుర్తుపట్టకుండా మారు వేషంలో ఏసీబీ అధికారులు అక్కడికి చేరుకున్నారు. మార్కెట్ యార్డులో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని గుర్తించారు. వివరాల్లోకి వెళితే...

అనంతపురం మార్కెట్ యార్డ్‌కు ముగ్గురు వ్యక్తులు లుంగీ, పాత చొక్కా, మెడలో తువ్వాలుతో లోపలికి వెళ్లారు. గొర్రెలు, ఎద్దులు కొనడానికి వచ్చారని అధికారులు భావించారు. కొద్దిసేపటికి అసలు విషయం బయటపడింది. వచ్చింది ఏసీబీ అధికారులని తెలిసి అవాక్కయ్యారు.




అవినీతి చేసేవారిని పట్టుకునేందుకు ఇలా మారువేషంలో వెళ్లారని తేలింది. యార్డులో అక్రమాలు చేస్తున్న వారి ఆట కట్టించినట్లు సమాచారం.





# సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే భారతి

**సత్తెనపల్లి, మహానాడు:**


రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన న్యాయ విద్యార్థి కే సాయి ఫణేంద్ర చికిత్సకు తక్షణ సహాయం అవసరమని సీఎం చంద్రబాబును సత్తెనపల్లి మాజీ శాసన సభ్యురాలు సిపిఎం పార్టీ నేత పుతుంభాక భారతి కలిసి విన్నవించారు. భారతి వినతిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు 10 లక్షల ఆర్థిక సహాయాన్ని వారం తిరక్కుండానే అందించారు. మానవత్వం చూపించి తక్షణం ఆర్థిక లోటు సమయంలో ఒక ప్రాణాన్ని కాపాడిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు భారతి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం సచివాలయంలో పది లక్షల చెక్కును తీసుకొని విలేకరులతో భారతి మాట్లాడుతూ చంద్రబాబు మానవత్వంతో ఒక విద్యార్థి ప్రాణాన్ని కాపాడారని కొనియాడారు.

# ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు

**ఆయుష్మాన్‌కి ఆదర్శం ఆరోగ్యశ్రీ**

**ఏపీసీసీ అధ్యక్షురాలు చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి**

**అమరావతి, మహానాడు :**



ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ అమలుపై కేంద్రమంత్రి పెమ్మసాని చేసిన వాఖ్యలు అనుమానాలు కలిగిస్తున్నాయన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతిఒక్కరూ తీసుకోవాలి అంటే ఇక రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ లేకుండా చేస్తారా అని ప్రశ్నించారు.

ఈ సందర్భంగా షర్మిలారెడ్డి మాట్లాడుతూ... ఆయుష్మాన్ పథకమే ఇక అమలు చేయాలి అంటే ఆరోగ్యశ్రీ ని నిలిపివేసే ఆలోచన మీ కూటమి సర్కార్ చేస్తుందని, అందుకే పథకానికి నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న బకాయిల చెల్లింపుపై ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారాణి ప్రశ్నించారు. బిల్లులు చెల్లించే ప్రభుత్వమే బిల్లులు రావడం లేదు అని చెప్పే సమాధానం దేనికి సంకేతం అన్నారు. ఆయుష్మాన్ కింద కేంద్రం ఇచ్చే 5 లక్షలతోనే సరిపెడితే మరి రాష్ట్రం ఇచ్చేది ఏమి లేదా అన్నారు. ఆరోగ్యశ్రీ కింద ఇక వైద్యం లేదని చెప్పకనే చెబుతున్నారు.

**ఆయుష్మాన్‌కి ఆదర్శం ఆరోగ్యశ్రీ**

గత వైకాపా ప్రభుత్వం 16 వందల కోట్లు బకాయిలు పెడింగ్ లో పెడితే, ఆసుపత్రులు కేసులను తీసుకోవడమే మానేశాయి. ఇప్పుడు మీ మంత్రుల మాటలు పథకం అమలుకే పొగ పెట్టేలా ఉన్నాయి. దీనికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ వెంటనే సమాధానం చెప్పాలి. ఆరోగ్యశ్రీ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన అద్భుత పథకం.పేద కుటుంబాలకు పునర్జన్మ ఇచ్చిన పథకం. ఎంతటి జబ్బు చేసినా ప్రాణానికి భరోసా ఇచ్చిన పథకం. కేంద్రం అమలు చేస్తున్న ఆయుష్మాన్ కి కూడా ఆదర్శం ఆరోగ్యశ్రీనే. ఇలాంటి పథకాన్ని నీరు గార్చాలని చూస్తే సహించం. ఆరోగ్యశ్రీ పై వెంటనే కూటమి సర్కార్ క్లారిటీ ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 16 వందల కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, పథకానికి ఏ లోటు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్లో దారుణం..

- సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌పై గ్యాంగ్ రేప్

**హైదరాబాద్, మహానాడు :**

సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తున్న ఓ యువతిని.. పార్టీ పేరుతో హోటల్‌కు తీసుకెళ్లిన స్నేహితులు ఆమెపై గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డారు. ఈ ఘటన హైదరాబాద్ లోని వనస్థలిపురం పీఎస్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సిటీకి చెందిన ఓ యువతి సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తోంది. ఇటీవల పార్టీ ఉందని చెప్పి ఆమెను స్నేహితులు ఓ హోటల్ రూమ్ కు తీసుకెళ్లారు. ఆ తర్వాత అక్కడికి



మరో వ్యక్తి వచ్చాడు. అందరూ కలిసి మద్యం తాగారు. అయితే, ఆ తర్వాత ఆమెపై స్నేహితులు గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డారు. వారితో పాటు కొత్తగా వచ్చిన వ్యక్తి కూడా అత్యాచారం చేసినట్లు చెబుతూ యువతి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదీ చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. యువతితో పాటు ఉన్న స్నేహితులంతా సాఫ్ట్ వేర్ ఎంప్లాయ్స్ గా పోలీసులు గుర్తించారు.

ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రేషన్ డీలర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

- తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవీబీ రాజేంద్ర ప్రసాద్

**ఉయ్యూరు, మహానాడు :**

రేషన్ డీలర్ల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాగిత కొండ ఆధ్వర్యంలో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి రేషన్ డీలర్ల సంఘం తరపున పలు సమస్యలు విన్నవించారు.

రాష్ట్రంలో ఉన్న డీలర్లు అందరికీ వయసుతో సంబంధం లేకుండా కమీషన్‌తో కూడిన గౌరవ వేతనం ఇవ్వాలని.. గత ప్రభుత్వంలో డీలర్లు వద్ద సేకరించిన గోనె సంచులు డబ్బులు ఇప్పించాలన్నారు. తూనికలు కొలతల శాఖ కాటాలకు వేసే రుసుము తీసివేయాలని, గోడౌన్ నుంచి పంపిణీ చేసే సరుకులు అరువు మీద ఇవ్వాలని మెమోరండం ఇచ్చారు.

రేషన్ డీలర్ల సమస్యలపై రాజేంద్రప్రసాద్ స్పందిస్తూ... మీ సమస్యలపై నాకు పూర్తిగా అవగాహన ఉంది అని, తప్పకుండా మీ సమస్యలు ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉయ్యూరు రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు రెడ్డి రమణ, వీరప్ప, ఎం ఏసుబాబు, రాజులపాటి ఫణి, దేవినేని శ్రీదేవి, కొలుసు సుబ్బారావు, ప్రసాద్, రవి , ప్రమీల, మోహనరావు, ప్రసాద్, బాబ్జీ, కళ్యాణ్,పాప, వెంకటేశ్వరరావు, ధనుంజయ, అభిలాష్, తదితరులు పాల్గొని అభినందనలు తెలియ చేసిన వారిలో ఉన్నారు.

# హామీలు బారెడు నిధులు మాత్రం జానెడు

- తెలంగాణ బడ్జెట్ అంకెల గారడీ!
- కౌలు రైతుల గోస పట్టించుకునే నాథుడే లేడు!
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి

**హైదరాబాద్, మహానాడు:**

ఎన్నికల హామీలు బారెడు నిధులు మాత్రం జానెడు అనే విధంగా తెలంగాణ బడ్జెట్ అంకెల గారడీగా మారిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి అన్నారు. రుణ మాఫీకి 30 వేల కోట్లకు పైగా బడ్జెట్ అవసరం అని చెప్పారు. కానీ అంత బడ్జెట్ పెట్టలేదు. సీఎం చెప్పిన లెక్కల ప్రకారం 70 లక్షల మంది రైతులు తెలంగాణలో ఉన్నారు. ఇందులో కోత విధించారు. ఏ ప్రాతిపాదికన రైతులను ఎంపిక చేశారని ఆయన ప్రశ్నించారు.

ఈ సందర్భంగా మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ... వరంగల్ సభలో ఎటువంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేస్తామని ఒప్పుకున్నారు. మెలికలు లేకుండా రుణమాఫీ చేయాలి. ఈ ఏడాది రైతు బంధు పడలేదు. సీజన్ రైతు బంధు విడుదల చేయాలి. రైతు బంధుకు , రైతు భరోసా కు వేర్వేరు నిధులు కేటాయించాలి. రైతు భరోసా పై అసెంబ్లీలో చర్చ పెడతామని సీఎం చెప్పారు. చర్చ ఎప్పుడు పెడతారో చెప్పాలి.

**కౌలు రైతుల గోస పట్టించుకునే నాథుడే లేడు.**

తెలంగాణలో దాదాపు 15 లక్షల కౌలు రైతులు ఉన్నారు. వారు మీరిచ్చిన హామీతో మీకు ఓటేశారు. కౌలు రైతులకు ఇస్తామన్న పెట్టుబడి సహాయం ఇచ్చి ఆదుకోవాలి. పంట బోనస్ 500 ఇవ్వాలి. వ్యవసాయానికి 49 వేల కోట్లు అవసరం. కానీ బడ్జెట్లో 31 వేల కోట్ల ఇచ్చారు. కేసీఆర్ మాదిరిగానే సన్న



బియ్యంకు బోనస్ ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే. ఇన్పుట్ సబ్సిడీ ఎప్పటిలోగా ఇస్తారు? రాష్ట్రంలో 7 నెలల్లో 150 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను విస్మరించింది. అందుకే అక్కడ కూర్చున్నారు.

**భూమాత పోర్టల్ వచ్చేది ఎప్పుడు?**

భూ సర్వేతో నష్టపోయిన ఎంత మందికి మీరు న్యాయం చేశారు? రెవెన్యూ ట్రిబ్యునల్ కసరత్తు మొదలైందా? పేదల భూములు కేసీఆర్ లాక్కున్నారని, ఆ భూములు వెనక్కి తీసుకొని న్యాయం చేస్తామని రాహుల్ గాంధీ చెప్పిన మాటేమిటి ? గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు లక్షల ఎకరాలు దోచుకున్నారని ఆరోపణలు చేశారు ? ఆ లెక్క ఏమైనా తెలిసిందా? రాష్ట్రం ఏర్పడినప్పుడు 24 లక్షల ఎకరాల అసైన్ భూమి ఉండేది. ఇప్పుడు 5 లక్షల మాత్రమే ఉంది. అవి ఎవరు లాక్కున్నారు ? దాన్ని లెక్క ఏమైనా తెలిసిందా? దానిపై ఎంక్వైరీ ఏమైనా వేశారా? దీనిపై సీబీఐ ఎంక్వైరీకి సిద్ధమా?

కాళేశ్వరం స్కాం ను సీబీఐ ఎంక్వైరీకి ఇచ్చేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? ధరణి పోర్టల్ విదేశీ కంపెనీ ఆధీనంలో ఉంది. విదేశీ కంపెనీకి అప్పజెప్పిందుకు బాధ్యులు ఎవరు? దీనిపై ఇప్పటి వరకు విచారణ చేయలేదు. దీని వెనకున్న మతలబు ఏమిటి? లక్షల ఎకరాల భూమిని బీఆర్ఎస్ బకాసురులు తింటే ఎందుకు ఎంక్వైరీ లేదు? ధరణి సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే బహిరంగ క్షమాపణ చెప్పాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కౌంటర్**

రెండు రోజుల క్రితం కేంద్రం రాష్ట్రానికి ఏమిచ్చింది అనేది వివరించాం. కేంద్రం ఇచ్చిన నిధుల మీద చర్చకు నేను సిద్ధం. ధరణిలో జరిగిన అవినీతిపై విచారణ అడిగితే సబ్జెక్ట్ డీవియేట్ చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే ఇద్దరి మధ్య ఉన్న అవగాహన ఒప్పందం అర్థం అవుతుంది. మీతో కాకుంటే సీబీఐకి సిఫార్సు లేఖ రాయండి. 24 గంటల్లో సీబీఐ ఆమోదం తీసుకొచ్చే బాధ్యత మాది అని అన్నారు.

# పేకాట రాజా..... కుమార్ రాజా..

- 50 రోజుల పాలనలో సాధించిందేమీ లేదు
- మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్

**పామర్రు, మహానాడు :**

ఈ 50 రోజుల పరిపాలనలో సాధించింది ఏమీ లేదని, ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని, పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ అన్నారు. అభివృద్ధి పక్కన పెట్టి తనపై చేసిన ఆరోపణలు నిజమైతే కుమార్ రాజా అధికారంలో ఉన్నారు కాబట్టి తాను ఎటువంటి విచారణకైనా సిద్ధమని పామర్రు మాజీ ఎమ్మెల్యే ఛాలెంజ్ విసిరారు.. తనపై వచ్చిన ఆరోపణలపై ఘాటుగా స్పందించిన పామర్రు మాజీ ఎమ్మెల్యే... కైలే మాట్లాడుతూ..

ప్రభుత్వం వచ్చి నిండా మూడు నెలల అవలేదు ... అప్పుడే నిమ్మకూరులో 50 లక్షల రూపాయల మట్టి,.. కోసూరులో కోటి రూపాయల మట్టి అమ్ముకున్న ఘనత కుమార్ రాజా ది..కైలే అనిల్ అని అన్నారు. పాముల లంక వంతెన కనీసం శంకు స్థాపన కూడా చేయలేదు... 40 రోజుల్లో పనులు మొదలు పెడతామని చెప్పిన ఎమ్మెల్యే అభివృద్ధి పక్కన పెట్టి తమ కార్యకర్తలపై దాడులు చేయటం, అక్రమ కేసులు పెట్టడం, తప్ప సాధించింది ఏమీ లేదని కైలే అన్నారు.

తాను గెలుస్తానని తనకే తెలియదని అటువంటి వ్యక్తి నేను ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఆరోపిస్తున్నాడని, తనకు దమ్ముంటే తానిచ్చిన ఇళ్ల స్థలాలు చూపిస్తాను రమ్మని కైలే అన్నారు.

సంక్షేమ పథకాలు అందించలేక చంద్రబాబు చేతులెత్తేసారని, హోంమంత్రి ఏం మాట్లాడుతుందో తనకే అర్థం కావట్లేదు అని కైలే అన్నారు.

చిన్నచిన్న ఉద్యోగస్తుల పొట్ట కొట్టడం తప్ప... ఈ 50 రోజుల పరిపాలనలో మీరు సాధించింది ఏమీ లేదని, ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని, 50 రోజులకే ఇంత అవినీతి చేస్తే, ఐదు సంవత్సరాలలో కుమార్ రాజా ఎంత సంపాదిస్తాడో చెప్పాలని కైలే విమర్శించారు.. ఈ కార్యక్రమంలో వైసీపీ జడ్పి టిసి మోహన్ రెడ్డి, కళ్ళం వెంకటేశ్వర్ రెడ్డి, తిరుమల శెట్టి వాసు, శివారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుట్కా వ్యాపారిపై దాడి.

**నరసరావుపేట, మహానాడు :**

నరసరావుపేటలో గుట్కా వ్యాపారుల మధ్య విభేదాలు బయటపడ్డాయి. నోముల మల్లిఖార్జున అనే గుట్కా వ్యాపారి ఇంటిపై దమ్మాలపాటి పూర్ణచంద్రావు అనుచరులతో కలిసి దాడికి పాల్పడ్డాడు. దాడిలో గుట్కా వ్యాపారి మల్లితో పాటు మరో నలుగురికి గాయాలయ్యాయి.

ఇంటిపై దాడి చేసి సీసీ కెమెరాలు, ఫర్నిచర్‌ని సైతం ధ్వంసం చేశారు. దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సుమారు 5 నుంచి 6 కోట్ల రూపాయల సరుకు పట్టు కున్నట్లు సమాచారం.

# అయోధ్య రామాలయ వాచ్

**అయోధ్య, మహానాడు :**



అయోధ్య రామాలయ వాచ్‌ను స్విట్జర్లాండ్‌కి చెందిన జాకబ్ అండ్ కో వాచ్ కంపెనీ, భారత్‌కి చెందిన ఎథోస్ కంపెనీలు కలిసి "ఎపిక్ ఎక్స్ స్కెలిటెన్" సిరీస్‌లో భాగంగా దీన్ని రిలీజ్ చేశాయి. ఉదయం 6 గంటలకు, సాయంత్రం 6 గంటలకు జైశ్రీరామ్ అని వినిపిస్తుంది. 9 గంటలకు రెండు పూటలా అయోధ్య రామాలయాన్ని చూపిస్తుంది. ధర రూ. 34 లక్షలు.. కేవలం 49 మాత్రమే తయారుచేయగా ఇప్పటికే 35 అమ్ముడుపోయాయి.

# కాథరిన్‌తో పెట్టుకుంటే.. అంతే!

కాథరిన్ అనబడే ఈ అమ్మాయిని జూదశాలలకు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లాస్ వేగాస్, మకావ్, మోంటె కార్లో లాంటి నగరాల్లోని కేసినోలలోకి అనుమతి నిషేధించారు.



కారణం? ఒకసారి పేకముక్కల కట్టను ఈ అమ్మాయి గమనించిన తర్వాత ..తన టేబుల్ వద్ద పంచబడిన పేకముక్కల్ని కన్నెత్తి చూడకుండా, ఎవరి దగ్గర ఏయే పేకముక్కలు ఉన్నాయో ఏయే వరుసలో ఉన్నాయో ఎంతో ఖచ్చితత్వంతో కనిపెట్టగల అఖండ మేధావి కావటమే. కాథరిన్ మేధోశక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన వీడియో ఇప్పుడు ప్రపంచాన్ని కుదిపేస్తోంది. కాబట్టి.. కాథరిన్‌తో పెట్టుకోవద్దు.

9

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 31, జులై 2024

## ‘శివం భజే’ అన్ని రకాల అంశాలతో ఆకట్టుకుంటుంది : నిర్మాత మహేశ్వర్ రెడ్డి



గంగా ఎంటర్‌టైన్మంట్స్ బ్యానర్ మీద అప్సర్ దర్శకత్వంలో అశ్విన్ బాబు హీరోగా, దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటించిన చిత్రం ‘శివం భజే’. ఈ చిత్రం ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇప్పటికే రిలీజ్ చేసినట్రైలర్ అందరిలోనూ అంచనాలను పెంచేసింది. తాజాగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మూలి మీడియాతో ముచ్చటిస్తూ ఎన్నో విషయాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన చిత్ర సంగతులివే.. హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా అని ఏమీ ఈ సినిమాను ఆగస్ట్ 1న రిలీజ్ చేయడం లేదు. మేం ఒక డేట్ అనుకున్నాం.. అది ఆయన బర్త్ డే అయింది. అంతే కానీ మేమేదో కావాలని పుట్టిన రోజు స్పెషల్‌గా రిలీజ్ చేయాలని అయితే ప్లాన్ చేయలేదు. శివం భజే కథను ముందుగా నేను విన్నాను. నాకు చాలా నచ్చింది. విన్న వెంటనే అడ్వాన్స్ ఇచ్చాను. ఆ తరువాత ఈ కథను అశ్విన్ దగ్గరకు తీసుకెళ్లాం. ఆయనకు కూడా వెంటనే నచ్చింది. ఐదు నిమిషాల్లోనే ఓకే చెప్పేశారు. అలా ప్రాజెక్ట్ ముందుకు కదిలింది.

కథను పూర్తిగా రివీల్ చేయలేను. చాలా లేయర్స్ ఉంటాయి. ఇది ఒక జానర్‌కు మాత్రమే పరిమితం అవుతుందని కూడా చెప్పలేను. ఐదారు జానర్లు కలిసి తీసిన సినిమాలా ఉంటుంది. అన్ని రకాల అంశాలుంటాయి. అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ట్విస్టులను అయితే ఇప్పుడు రివీల్ చేయలేను. నేను శివుడి భక్తుడ్ని కాబట్టి.. ఈ సినిమాను తీయలేదు. కథ చాలా బాగుంటుంది. శివం భజే చిత్ర విడుదలకు ఇదే సరైన సమయం అని భావించాను. డిస్ట్రిబ్యూటర్‌గానూ ఆలోచించాను. అందుకే ఈ డేట్‌ను ఫిక్స్ చేశాం. ఇక మున్ముందు పెద్ద సినిమాలు రాబోతోన్నాయి. క్వాలిటీ, కంటెంట్ కోసం అనుకున్న దాని కంటే కాస్త ఎక్కువే బడ్జెట్ పెట్టాను. మ్యూజిక్ డైరెక్టరే ఈ చిత్రానికి హీరో. హిడింబ చూశాక ఆయన్ను తీసుకోవాలని అనుకున్నాం. అద్భుతమైన పాటలు, ఆర్ఆర్ ఇచ్చారు. ఈ మూవీని హైద్రాబాద్ చుట్టూనే తీశాం. కథ కూడా పూర్తిగా ఇక్కడే తిరుగుతుంది.

## కళ్యాణ్ రామ్ చిత్రంలో వెయ్యి మంది ఆర్టిస్టులుతో ఇంటెన్స్ క్లైమాక్స్



హీరో నందమూరి కళ్యాణ్ రామ్ సినిమా క్లైమాక్స్ షూటింగ్ తాజాగా పూర్తయింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న సినిమాలోని ఈ క్రూషియల్ పార్ట్ హైదరాబాద్ శివార్లలో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో ముప్పై రోజుల పాటు చిత్రీకరించారు. ఈ కీలక సన్నివేశానికి అవసరమైన డ్రమటిక్, లీనమయ్యే వాతావరణాన్ని క్రియేట్ చేయడానికి మేకర్ భారీగా ఇన్వెస్ట్ చేశారు. ఒక్క క్లైమాక్స్‌కే రూ. 8 కోట్లు ఖర్చు చేశారు. ఇది ఇప్పటివరకు కళ్యాణ్ రామ్ కెరీర్‌లో హయ్యస్ట్ ఖర్చు పెట్టిన క్లైమాక్స్.

ఇది గ్రాండియర్, హ్యూజ్ స్కేల్ లో వుండబోతోంది. అద్భుతమైన సెట్స్ రూపొందించడంలో పేరున్న బ్రహ్మ కడలి మ్యాసీవ్ సెట్ డిజైన్ చేశారు. యాక్షన్ కొరియోగ్రఫీని రామకృష్ణ పర్యవేక్షించారు.

యాక్షన్ సన్నివేశాలు, స్టంట్లు బ్రెత్ టేకింగ్ ఎక్స్ పీరియన్స్‌ని అందించనున్నాయి. క్లైమాక్స్ సీక్వెన్స్‌లో ప్రముఖ తారాగణం మాత్రమే కాకుండా దాదాపు 1000 మంది ఆర్టిస్టులు షూటింగ్‌లో పాల్గొన్నారు. ఈ ఎపిసోడ్ ఫైనాన్సియల్, క్రియేటివ్ సోర్స్ లో గ్రేట్ ఇన్వెస్ట్ మెంట్ సూచిస్తోంది. సినిమా నెరేటివ్ లో ఈ పార్ట్ హైలైట్ గా వుండబోతోంది. హై-ఆక్టేన్ యాక్షన్‌తో కూడిన ఈ చిత్రంలో విజయశాంతి ఐపిఎస్ ఆఫీసర్‌గా కమాం డింగ్ క్యారెక్టర్‌లో తన డైనమిక్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకోనున్నారు.

## తిరగబడరసామీ కంటెంట్ బావుంటుంది

### -నిర్మాత మల్కాపురం శివకుమార్



యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హెూల్సమ్ ఎంటర్‌టైనర్ ‘తిరగబడరసామీ’. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్ ని ఆకట్టుకునే రోమాన్స్ తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసి సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి. ఈ చిత్రం ఆగస్ట్ 2న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపధ్యంలో నిర్మాత మల్కాపురం శివకుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. ఈ ప్రాజెక్ట్ 2023లో స్టార్ట్ అయ్యింది. డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ గారు కథ చెప్పగానే నచ్చింది. సింగిల్ సిట్టింగ్ లో ఓకే చేశాను. ఈ కథకు రాజ్ తరుణ్ యాప్ట్ గా ఉంటుందని ముందే అనుకున్నాం.

ఎవరైనా సిట్యుయేషన్ బట్టే బిహేవ్ చేస్తారు. సైలెంట్ గా వున్న పర్సన్ ని వైలెంట్ గా మార్చేది సిట్యుయేషనే. ఈ కథలో కూడా అలాంటి సిట్యుయేషన్ వుంటుంది. ఒక మామూలు కుర్రాడిని తన లైఫ్ లో వచ్చే సిట్యుయేషన్స్ ఎలా మార్చాయనేది చాలా ఆసక్తికరంగా వుంటుంది. కథని ప్రకారమే వైలెన్స్ వుంటుంది. రాజ్ తరుణ్ చాలా అద్భుతంగా పెర్ఫార్ చేశారు. భార్య భర్తలు మూడు ముళ్ళ బంధానికి ఏ విధంగా కట్టుబడి ఉండాలనడానికి నిదర్శనం ఈ సినిమా. కంటెంట్ చాలా బావుంటుంది. అందరికీ నచ్చుతుంది. ఇందులో మన్నారా నెగిటివ్ ఫీమేల్ లీడ్ చేస్తుంది. సినిమా అంతా వుంటుంది. ఈ పాత్రకు తనకు యాప్ట్. ఆ పాత్రని చాలా అద్భుతంగా పోషించింది.



## ‘మిస్టర్ బచ్చన్’లో క్యారెక్టర్‌కు డబ్బింగ్ చెప్పిన భాగ్యశ్రీ బోర్సే

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ మాస్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ మూవీ ‘మిస్టర్ బచ్చన్’ ప్రేక్షకులని అల్టిమేట్ ఎంటర్‌టైన్మెంట్ అందించడానికి రెడీగా ఉంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన పాటలు, షో రీల్, టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే డబ్బింగ్ ని కంప్లీట్ చేశారు. తన క్యారెక్టర్ కు సొంతంగా డబ్బింగ్ చెప్పారు. తెలుగు తన మాతృభాష కాకపోయినప్పటికీ కష్టపడి నేర్చుకొని తన పాత్రకు సొంతంగా డబ్బింగ్ చెప్పడం అందరినీ సర్ ప్రైజ్ చేసింది. ఆమె డెడికేషన్, ప్రొఫెషనలిజంను అందరూ ప్రశంసిస్తున్నారు.

ఇప్పటికే విడుదలైన సితార్, రెప్పల్ డప్పుల్ సాంగ్స్, టీజర్ లో తన బ్యూటీఫుల్ స్క్రీన్ ప్రజెన్స్ తో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేశారు భాగ్యశ్రీ. ఇప్పుడు ఎక్కడ చూసిన భాగ్యశ్రీ ఫోటోలే వైరల్ అవుతున్నాయి. ఆమెను టాలీవుడ్ అప్ కమింగ్ క్రేజీ హీరోయిన్ అంటున్నారు. భాగ్యశ్రీ పెర్ఫార్మెన్స్ ని బిగ్ స్క్రీన్‌పై చూడటానికి ఆడియన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.

## ‘కాలం రాసిన కథలు’ రిలీజ్ డేట్ పోస్టర్




ఎంఎంవి సాగర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఆసక్తికరమైన చిత్రం కాలం రాసిన కథలు. ఈ చిత్రం రిలీజ్ డేట్ పోస్టర్ని హీరో శివాజీ గారు విడుదల చేశారు. పోస్టర్ విడుదల చేసిన అనంతరం, శివాజీ గారు మాట్లాడుతూ “ఈ చిత్రం టైటిల్ మరియు కాన్సెప్ట్ చాలా బాగున్నాయి. ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుంది” అని అభిలాషిస్తూ టీమ్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దర్శక నిర్మాతలు ఎం ఎం వి సాగర్ మాట్లాడుతూ, “మచిలీపట్నం పెడన పరిసర ప్రాంతాల్లో ఈ చిత్ర సింహ భాగం షూటింగ్ జరిగింది. యూత్ ఫుల్ లవ్ మరియు ఫ్యామిలీ ఎంటర్టైనర్ గారు రూపొందిన మా చిత్రం ద్వారా నూతన నటీనటులు చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ముఖ్యంగా ఐదు జంటల మధ్య జరిగే అద్భుతమైన సంఘర్షణలతో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించే ట్విస్టులు ఈ సినిమాలో ఉన్నాయి. అంతే కాకుండా, సెకండ్ హాఫ్ లో శివుడి మీద ఉండే సన్నివేశాలు ప్రేక్షలులని రక్తి కట్టిస్తాయి. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్ మరియు సాంగ్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం ఆగస్టు 29న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు వస్తుంది” అని తెలిపారు.



## “లూసీ” ఫస్ట్ లుక్

ఆండాలమ్మ పిక్చర్స్ మరియు నియోన్ క్రియేషన్స్ పతాకంపై చరణ్ గోపరాజు, శశాంక్ బాలు, ప్రశాంతి ముఖ్య పాత్రధారులుగా మహదేవ్ చిరంజీవి దర్శకత్వంలో, ఆశిష్, కిరణ్, ప్రవీణ్ ఆమంచ లు సంయుక్తంగా నిర్మించిన సైకలాజికల్ త్రిల్లర్” లూసీ.’ అన్ని హంగులు పూరి చేసుకున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ ను రీసెంట్ గా హైదరాబాదులో చిత్ర యూనిట్ ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొని సంయుక్తంగా ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ మహదేవ్ చిరంజీవి మాట్లాడుతూ “ ఈ సినిమాకు నేను డైరెక్షన్ అండ్ రైటింగ్ తో పాటు కెమెరా మెన్ గా కూడా వ్యవహరించాను. మా సినిమాకు అన్ని చక్కగా కుదిరాయి.మా నిర్మాతలు ఆశిష్, కిరణ్ అండ్ ప్రవీణ్ ఆమంచ లు నన్ను నమ్మి, నాకు సహకరించినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను . అతి త్వరలోనే టీజర్ లాంచ్ చేయడానికి సలహాలు చేస్తున్నాం. అని అన్నారు.

ఆ చిత్ర నిర్మాతలు ఆశిష్ కిరణ్ ని మాట్లాడుతూ” చిరంజీవి మహదేవ్ గారు కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి. సో అందుకే మేము ఆయనతో జర్నీ స్టార్ట్ చేసాం. ఈ చిత్రం చూసిన తర్వాత హిట్ అవుతుందనే నమ్మకం ఏర్పడింది. ఫ్యూచర్లో ఆయన మరిన్ని మంచి చిత్రాలు తీయాలని మేము కోరు కుంటున్నాం. అని అన్నారు.

సంగీత దర్శకులు సందీప్ ప్రభాకర్ మాట్లాడుతూ”ఆర్ఆర్ కి మంచి స్కోప్ ఉన్న చిత్రం ఇది.. మ్యూజికల్ గా ఇదొక డిఫరెంట్ వైబ్ క్రియేట్ చేస్తుంది. ముఖ్యంగా డైరెక్టర్ గారికి ఈ చిత్రం మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను” అని అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144